RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:117 TUESDAY ,OCTOBER 06 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :117 మంగళవారం, అక్టోబర్ 06, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### 4 నెలల క్రితం కిలో రూ.50 ఇప్పుడు రూ.80పైనే

# సన్న బియ్యం' పరుగులు ఎందాక.?

**4 నెలల్లోనే 25 శాతం పెరిగుదల**

**ఇతర రాష్ట్రాలకు ఎగుమతి**

**మిల్లర్ల 'క్యాష్ అండ్ క్యారీ' షరతు**

**పలువురు మిల్లర్ల అక్రమాలు**

**ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు**



తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ

బియ్యం ధరలకు రెక్కలొస్తున్నాయి. నాలుగు నెలల క్రితం కిలో రూ. 50గా ఉన్న ధరలు నేడు రూ. 83 వరకు చేరాయి. తక్కువ నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని సైతం రూ.60కి పైనే విక్రయిస్తున్నారు. ఓవైపు ఎండల తీవ్రత పెరుగుతుండగా, ఇంకోవైపు సన్న బియ్యం ధరలకు రెక్కలొస్తున్నాయి. 4 నెలల క్రితం వరకు కిలో బియ్యం ధర రూ.50 నుంచి రూ.55 మధ్య ఉండేది. ప్రస్తుతం ఏకంగా రూ.65 నుంచి రూ.83 వరకు చేరింది. తక్కువ నాణ్యత ఉన్న సన్నబియ్యం సైతం రూ.60కి పైనే ఉంటోంది. ఈ క్రమంలోనే నూకల ధరలూ పెరగడం గమనార్హం. గతంలో వీటి ధర కిలో రూ.20 ఉండగా, ప్రస్తుతం రూ.30కి చేరింది. 4 నెలల్లోనే 25 శాతం పెరిగుదల సన్నబియ్యం ధరలు 4 నెలల్లోనే 25 శాతం వరకు పెరిగాయి. ఆదివారం ప్రముఖ రకాల 25 కేజీల బస్తా ధరలను పరిశీలిస్తే సగటున కిలోకు జేఎస్ఆర్ ప్రీమియం-కోలం రూ.83.50, జేఎస్ఆర్ రా రైస్ ధర రూ.74.85, లలిత సోనామసూరి రూ.71.33, కర్నూలు సోనా మసూరి రూ.70, హెచ్ఎంటీ రా రైస్ రూ.69గా ఉంది. కిరాణా షాపుల్లో హెచ్ఎంటీ రా రైస్ ధర రూ.78 చొప్పున విక్రయిస్తున్నారు. పక్షం రోజుల కిందట వీటి ధర రూ.70గా ఉండేది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాకాలంలో ధాన్యం దిగుబడి అంచనాల మేరకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు యాసంగి సాగు గుబులు మిగతా2లో



## ఈ నెల 9న ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు

## రసవత్తరంగా ముక్కోణపు పోరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో 10 సంవత్సరాల తర్వాత గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నారు. గెలుపే లక్ష్యంగా కార్మిక సంఘాలు అడుగులు వేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ టీడబ్ల్యూయూకు మద్దతు ప్రకటించడంతో ప్రాధాన్యం సంతరించుకొందితెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ)లో పది సంవత్సరాల తర్వాత గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన కార్మిక సంఘాలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ముందడుగు వేస్తున్నాయి. ఈ మేరకు పథక రచన మిగతా2లో



## ఎల్బీనగర్ -హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్! నితిన్‌గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి

2

## ఆ మూడు డిమాండ్లపై రాజీపడే ప్రసక్తే లేదు



తెలంగాణ పత్రిక :సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్- ఎస్ఐఆర్‌ను రద్దు చేయాల్సిందేనన్న కాంగ్రెస్- ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన మూడు అంశాలపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మరింత స్పష్టం చేసింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ రద్దు, ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించడం, ఆ మూడు డిమాండ్ల విషయంమిగతా



2

## మెట్రో నగరాల్లో కుంగుతున్న భూమి

**భూగర్భ జలాలే కారణమా?**

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

భారత్‌లో పలు మెట్రో నగరాల్లో భూమి కుంగిపోతున్నట్లు ఇటీవల పలు అధ్యయనాల్లో తేలింది. ఈ నేపథ్యంలో మహానగరాల్లో భూమి కుంగుబాటు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వాతావరణ మార్పులతో ఇప్పటికే యావత్ ప్రపంచం ఎప్పుడూ చూడని పరిణామాలను చూస్తోంది. కరవులు, తుపాన్లు, వరదలు, క్లౌడ్ బరస్ట్‌లు, వర్షాకాలంలో వానలు కురవకపోవడం ఇలా ఇవన్నీ సరిపోవు అన్నట్లు మరో పెద్ద సమస్య వచ్చి చేరింది. అదే నగరాల్లో

### క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి

## అలాట్‌మెంట్ లెటర్లు పొందినవారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తొలివిడత రూ.లక్ష వాయిదాను ఈ నెల 9 నాటికి చెల్లించాలని హౌజింగ్? బోర్డు ప్రకటించింది. లేదంటే వారి ఇళ్లను రద్దు చేస్తామంది.క్యూర్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్లు' పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు పత్రాల జారీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే అలాట్‌మెంట్ పత్రాలు అందుకున్న వారు ఈ నెల 9వ తేదీలోపు మొదటిమిగతా2లో

## సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా

రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది.దసరా , దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది.

2

## బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

**సీఈవో సుదర్శన్‌రెడ్డి ఆదేశం**

అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఫారం-7ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి అధికారులకు జారీ చేశారు. కొన్నిచోట్ల భారీగా బోగస్ ఫారం-7 ఇచ్చినట్లు సమాచారం.



## కాంగో నదిలో ఘోర విషాదం

**రెండు పడవలు ఢీ..**

**కనీసం 30 మంది మృతి**

**పలువురు గల్లంతు..**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

నదిలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. రెండు పడవలు ప్రమాదవశాత్తూ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గల్లంతయ్యారు. ఈ ప్రమాదం ఆదివారం (అక్టోబర్ 4) ఈక్వేటర్ ప్రావిన్స్‌లోని స్గోంబే-లుకోలేలా మిగతా12లో

## హైదరాబాద్‌లో కొత్త చట్టం వచ్చింది 'క్యూర్'తో భాగ్యనగర పాలన మారనుంది

**ఆస్తి పన్ను పెరుగుదల 10 శాతం**

**చెరువులు, నాలాలకు మరింత రక్షణ**

**విపత్తుల నిర్వహణకు శాశ్వత ప్రణాళిక**



12



## చెత్త సేకరణకు 2 కాదు ఇకపై 4 డబ్బాలు త్వరలో ఇంటింటికీ పంపిణీ.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి :ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే కొత్త నిబంధన వచ్చినా అధికారుల కసరత్తు శూన్యం. ప్రజలు చెత్తను వేరు చేస్తున్నా మున్సిపల్ సిబ్బంది చెత్తను ఒకే ట్రాలీలో వేసుకుంటున్నారు. రంగు డబ్బాల ప్రధాన్యత ఇదే.తడి చెత్త, పొడి చెత్తను వేరువేరు మిగతా12లో




## మేడిపల్లిలోని నగల షాపులో భారీ చోరీ రూ.3 కోట్ల విలువైన వజ్రాభరణాల అపహరణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. క్యారెట్ లేన్ జ్యువెల్లరీ షాపులోకి చొరబడిన దొంగలు, సుమారు రూ.3 కోట్ల విలువైన ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పరిధిలోని క్యారెట్ లేన్ జ్యువెల్లరీ షాపులో ఆదివారం అర్ధరాత్రి భారీ 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# 4 నెలల క్రితం కిలో రూ.50 ఇప్పుడు రూ.80పైనే సన్న బియ్యం' పరుగులు ఎందాక.?

ఎల్?నినో ప్రభావంతో వర్షాకాలంలో ధాన్యం దిగుబడి అంచనాల మేరకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు యాసంగి సాగు గుబులు పుట్టిస్తోంది. గత ఏడాది రాష్ట్రంలో 92.17 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. అయితే ఈసారి ఎల్?నినో ప్రభావంతో 78.23 లక్షల ఎకరాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో సన్నాల ధరలపై దీని ప్రభావం మరింతగా ఉండనుంది.

**ఇతర రాష్ట్రాలకు ఎగుమతి**

రాష్ట్రంలో సాగవుతున్న సన్న ధాన్యం నాణ్యమైనవి. ఈ నేపథ్యంలోనే మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాల్లో సైతం వీటికి మంచి డిమాండ్ ఉంది. సన్నాలు ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్?, ఖమ్మం జిల్లాల్లో ఎక్కువగా సాగవుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో కోతలు మొదలవ్వగానే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్? రాష్ట్రాల వ్యాపారులు వచ్చి ధాన్యాన్ని కొనేస్తున్నారు. దేశంలోని ముంబయి, బెంగళూరు, చెన్నై వంటి మహా నగరాలకు వీటిని భారీ మొత్తంలో తరలిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో బియ్యం లభ్యత తగ్గుతోంది.

**మిల్లర్ల 'క్యాష్? అండ్? క్యారీ' షరతు**

గతంలో రైస్? మిల్లర్లు వ్యాపారులకు సరఫరా చేసిన బియ్యం డబ్బులను చెల్లించేందుకు 2 నెలల గడువిచ్చేవారు. అయితే ఇప్పుడు మాత్రం నగదు చెల్లించాకే బియ్యం ఇస్తామంటున్నారు. ఈ కారణంతో రిటైల్? షాపుల యజమానులు సైతం మరికొంత ధర పెంచేస్తున్నారు. మార్కెట్‌లో సన్నాల లభ్యత తగ్గుముఖం పౌర సరఫరాల సంస్థ గత ఖరీఫ్?లో 72 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. దీనిలో కేవలం 5 లక్షల టన్నులే మిగులుగా గుర్తించారు. ఈ పరిణామంతో మార్కెట్?లో సన్నాల లభ్యత తగ్గుముఖం పట్టింది. ఇది పరోక్షంగా బియ్యం ధరలు పెరిగేందుకు కారణమైందని బియ్యం ఎగుమతిదారులు చెబుతున్నారు.

**పలువురు మిల్లర్ల అక్రమాలు**

ప్రభుత్వం సీఎంఆర్? కోసం ఇచ్చే సన్న ధాన్యంతో పలువురు మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. కొందరు నేరుగా వడ్లను, మరికొందరు బియ్యాన్ని అమ్మేస్తున్నారు. విజిలెన్స్?, ఎన్?ఫోర్స్?మెంట్? బృందాలు ఇటీవల చేస్తున్న తనిఖీల్లో సుమారు రూ.2,000 కోట్ల విలువైన ధాన్యం మాయమైన విషయం వెల్లడైంది. ఔదీనితో పాటు కొందరు మిల్లర్లు ప్రభుత్వం ఇచ్చిన మేలు రకం ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు అమ్మేసి, నాణ్యత తక్కువగా ఉన్న సన్న ధాన్యంతో వాటిని భర్తీ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరికొందరు రేషన్ బియ్యాన్ని దళారుల ద్వారా మిల్లులకు తెప్పించుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడుతోంది.

**ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు**

ఇతర రాష్ట్రాల వ్యాపారులు చేస్తున్న సన్న ధాన్యం సేకరణను వీలైనంత వరకు అడ్డుకోవాలి. బియ్యం అక్రమ నిల్వలపై ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీలు నిర్వహించాలి. బియ్యం దుకాణాల్లోనూ భారీగా నిల్వలు ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. రైతులు, దళారుల నుంచి నేరుగా ధాన్యాన్ని కొంటూ బియ్యంతో పెద్ద మొత్తంలో వ్యాపారాలు సాగిస్తున్న మిల్లర్లను కట్టడి చేయాలి. అదనపు కేటాయింపులు చేస్తే స్థలం సర్దుబాటు పేరిట ఇప్పటికే ఉన్న ధాన్యాన్ని విక్రయించడం వంటి అక్రమాలకు ఆస్కారం లభిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కేటాయింపుల విషయంలో మిల్లుల సామర్థ్యం, ప్రస్తుతమున్న ఖాళీని దృష్టిలో ఉంచుకోవాలి.

# ఈ నెల 9న ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు రసవత్తరంగా ముక్కోణపు పోరు

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ)లో పది సంవత్సరాల తర్వాత గుర్తింపు ఎన్నికలు జరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన కార్మిక సంఘాలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ముందడుగు వేస్తున్నాయి. ఈ మేరకు పథక రచన చేస్తున్నాయి. దీంతో ఎన్నికల సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈసారి యూనియన్ల మధ్య పోటీ కాకుండా కార్మిక సంఘాలు వేర్వేరు కూటములుగా ఏర్పడటంతో ముక్కోణపు పోరు నెలకొంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ)కు అనూహ్యంగా మద్దతు ప్రకటించింది. దీంతో ఈ ఎన్నికలకు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకొంది. మరోవైపు ప్రధాన సంఘం ఎంప్లాయీస్ యూనియన్? (ఈయూ)కు మద్దతు ప్రకటించిన సీపీఐ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. ప్రతి కార్మికుడికి రెండేసి ఓట్లు ఈ సంవత్సరం నిర్వహించే ఎన్నికల్లో ప్రతి కార్మికుడికి రెండేసి ఓట్లుంటాయి. ఒకటి రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘానికి కాగా, మరొకటి రీజియన్ స్థాయి గుర్తింపు సంఘానికి ఓటేస్తారు. వామపక్ష పార్టీల కార్మిక సంఘాల అనుబంధ సంఘాలు ఎంప్లాయీస్? యూనియన్? (ఈయూ), స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) వేర్వేరు కూటముల్లో ఉన్నాయి. ఈయూతో తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) జట్టు కట్టాయి. ఈ కూటమి నుంచి రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘానికి ఈయూ పోటీపడుతోంది.

# ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్!

తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్?అండ్?బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్?లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్?లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర్' --2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎల్బీనగర్?-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్! - నితిన్?గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. : తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్?అండ్?బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్?లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్?లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర్' --2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

**ఎల్బీనగర్? ఎలివేటెడ్ కారిడార్? మంజూరు చేయండి**

ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్?హెచ్?-65, 6o2 లేన్ల విస్తరణ, ఆర్?ఆర్?ఆర్ ఉత్తర--దక్షిణ భాగాలు, హైదరాబాద్--అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే అంశాలపై చర్చించారు. హైదరాబాద్--శ్రీశైలం ఎన్?హెచ్?? -765పై ఎలివేటెడ్ కారిడార్ కోసం విజ్ఞప్తి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎన్‌హెచ్ - 65లో ఎల్బీనగర్--మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు (6o2) లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఎక్కువగా నిర్మాణాలు ఉన్న ప్రాంతాల్లో ఆర్ఈ వాల్‌కు బదులుగా వయాడక్ట్ విధానంలో నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని నితిన్? గడ్కరీకి కోమటిరెడ్డి వివరించారు.

# మెట్రో నగరాల్లో కుంగుతున్న భూమి భూగర్భ జలాలే కారణమా?

వాతావరణ మార్పులతో ఇప్పటికే యావత్ ప్రపంచం ఎప్పుడూ చూడని పరిణామాలను చూస్తోంది. కరవులు, తుపాన్లు, వరదలు, క్లౌడ్ బరస్ట్‌లు, వర్షాకాలంలో వానలు కురవకపోవడం ఇలా ఇవన్నీ సరిపోవు అన్నట్లు మరో పెద్ద సమస్య వచ్చి చేరింది. అదే నగరాల్లో భూమి కుంగిపోవడం. ప్రధానంగా భూగర్భ జలాలలను విపరీతంగా తోడేయడం వల్ల భూమి కుంగిపోతోంది. ప్రపంచంలోని అనేక నగరాల్లో ఈ సమస్య ఉండగా భారత్‌లోనూ ఇలాంటి సంఘటనలు వెలుగు చూడడం ఆందోళన కల్గిస్తోంది. ఈ నేపథ్యంలో వీటిపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. మరి ఎందుకీ సమస్య. దీనికి పరిష్కారం లేదా. వీటిని నివారించే విషయంలో ఏయే దేశాలు సత్ఫలితాలు సాధించాయి.

**భూగర్భ జలాలు హరించుకుపోవడం**

ప్రకృతిని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. ఇది శతాబ్దాలుగా నిరూపితం అవుతూ వస్తున్న సత్యం. కానీ మనిషి తన అవసరాల కోసం ఆ ప్రకృతిని ధ్వంసం చేస్తూ వస్తున్నాడు. దానికి ఫలితం అనుభవిస్తూ వస్తున్నాడు. కరవులు, తుపాన్లు, వరదలు, క్లౌడ్ బరస్ట్‌లు, వర్షాకాలంలో వానలు కురవకపోవడం, శీతాకాలంలో ఎండలు ఇలాంటి విపత్తులన్నీ ప్రకృతిని ధ్వంసం చేసిన ఫలితమే. చెట్లను ఎడాపెడా నరికివేయడం, కాలుష్యాన్ని గాల్లోకి వదలడం వంటి ప్రకృతి విధ్వంసక చర్యలతో మనుషులు కోలుకోలేని నష్టం చేస్తున్నారు. ఆ కోవలోనే భూగర్భ జలాలను విపరీతంగా తోడేస్తూ భూమి కుంగుబాటుకూ కారణం అవుతున్నారు. ముఖ్యంగా సముద్ర తీర నగరాల్లో భూగర్భ జలాలు హరించుకుపోవడంతో సముద్ర జలమట్టాలు పెరిగి ఆ నగరాలకు ముంపు ప్రమాదం పెరిగిపోతోంది. భారత్‌తో పాటు ప్రపంచంలోని అనేక నగరాలు ఇప్పుడు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి.

**నలుగురు సభ్యులతో కూడిన కమిటీ**

భారత్‌లో పలు మెట్రో నగరాలు కుంగిపోతున్నట్లు ఇటీవల పలు అధ్యయనాల్లో తేలింది. ఈ నేపథ్యంలో మహానగరాల్లో భూమి కుంగుబాటు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దేశ రాజధాని దిల్లీ సహా కోల్‌కతా, ఆర్థిక రాజధాని ముంబయి, చెన్నై నగరాల్లో భూమి కుంగిపోవడానికి కారణాలను పరిశీలించడానికి కేంద్రం ఈ మేరకు నలుగురు సభ్యులతో కూడిన ఒక సంయుక్త కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ భూమి కుంగిపోతున్న తీరును పరిశీలించి దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయనుంది. ఇదే సమయంలో భూమి కుంగుబాటు నివారణ చర్యలను, పరిష్కార మార్గాలను కూడా ప్రతిపాదించనుంది.

**కమిటీ రిపోర్టులో వివరాలు వెల్లడి**

నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు నగరాల్లో కుంగుబాటు సమస్యపై కేంద్రం చర్యలు తీసుకుంది. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ ఈ కమిటీని ఏర్పాటు చేసింది. మే 29న నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఛైర్ పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాత్సవ నేతృత్వంలోని ప్రధాన బెంచ్ విచారణ సందర్భంగా ఈ అంశంపై ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ ఇటీవల ఎన్?జీటీకి సమర్పించిన రిపోర్టులో కమిటీ వివరాల్ని వెల్లడించింది. ఈ కమిటీలో సీజీడబ్ల్యూఏతో పాటుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నుంచి కూడా ఒక్కొక్క ప్రతినిధి ఉన్నట్లు స్పష్టం చేసింది. అంటే నాలుగు వేర్వేరు సంస్థల నుంచి కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించింది. ఇక కమిటీ కో ఆర్డినేటర్‌గా సీజీడబ్ల్యూఏ సైంటిస్ట్ అలోక్ కుమార్ సిన్హా వ్యవహరించనున్నారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ తరఫున మోనిస్ ఖాన్ ఈ కమిటీలో సభ్యుడిగా ఉండగా, ఇస్రో నుంచి రిత్విక్ మజుందార్, జీఎస్ఐ నుంచి పీకే గజ్‌బియే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**భూగర్భ జలాలు తగ్గుతుండటం**

మెట్రో సిటీల్లో భూమి కుంగిపోవడంపై గతేడాది నవంబరులోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ దృష్టి సారించింది. అప్పట్లోనే ఒక అంతర్జాతీయ అధ్యయనాన్ని ఆధారంగా చేసుకొని వచ్చిన మీడియా రిపోర్టును పరిశీలించిన ట్రైబ్యునల్ ఈ అంశంపై సుమోటో కింద నమోదు చేసింది. 2015 నుంచి 2023 వరకు శాటిలైట్ అబ్జర్వేషన్స్‌ను బట్టి నిర్వహించిన అధ్యయనంలో దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబైలో సుమారు 878 చదరపు కిలోమీటర్ల ప్రాంతం భూమి కుంగుబాటుకు గురవుతున్నట్లు గుర్తించారని నివేదికలు పేర్కొన్నాయి. భూమి కుంగిపోవడానికి ప్రధాన కారణాల్లో భూగర్భ జలాలు తగ్గుతుండటం ఒకటిగా అధ్యయనం పేర్కొంది. ఇదే సమయంలో నగరాల్లో పెరుగుతున్న జనాభా, వేగంగా జరుగుతున్న నిర్మాణాలు, విపరీతంగా పెరుగుతున్న భూగర్భ జలాల వినియోగం వంటి అంశాలు కూడా భూమి కుంగుబాటుకు కారణంగా ఉన్నాయా లేదా అనే అంశాల్ని కూడా కమిటీ పరిశీలించనుంది.

# ఆ మూడు డిమాండ్లపై రాజీపడే ప్రసక్తే లేదు

ఆ మూడు డిమాండ్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. వీటిని పార్టీ రాజీ లేని డిమాండ్లుగా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈ మూడు అంశాలపై కాంగ్రెస్ కార్యకర్తలు, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు ఆందోళనలు చేస్తున్నాయని ఖర్గే తెలిపారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై పోరాడుతున్న పౌర సమాజ సభ్యులు, యువజన సంఘాలకు కూడా కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని చెప్పారు.

**మూడు డిమాండ్లపై స్పష్టత**

ఎక్స్‌లో ఖర్గే సోమవారం చేసిన పోస్టులో కాంగ్రెస్ డిమాండ్లను వరుసగా ప్రస్తావించారు. మొదటగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రెండోది ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరారు. మూడోది ఇకపై ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాలని పేర్కొన్నారు. ఆ మూడు అంశాలపై దేశవ్యాప్తంగా తమ పార్టీ, ఇండియా కూటమి భాగస్వామ్యాలు ఉద్యమిస్తున్నాయని ఖర్గే చెప్పారు. వివిధ ప్రాంతాల్లో ఇదే అంశాలపై ఆందోళనలు చేస్తున్న పౌర సమాజం, యువజన సంఘాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని వెల్లడించారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అలాట్‌మెంట్ లెటర్లు పొందిన వారు

ఈ నెల 9వ తేదీలోపు మొదటి విడతగా రూ.లక్ష చెల్లించాలని, లేనిపక్షంలో కేటాయింపు రద్దు చేయనున్నట్లు హౌసింగ్ బోర్డు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం బోర్డు ఓ ప్రకటన విడుదల చేసిందిఇప్పటికే 60 శాతం చెల్లింపులు పూర్తి తొలి విడత చెల్లింపు విషయంలో లబ్ధిదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందని బోర్డు పేర్కొంది. క్యూర్?లో 4వ తేదీ నాటికి 5,501 మంది లబ్ధిదారులకు అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయగా, మిగిలిన వారికి త్వరలో పంపిణీ చేయనున్నట్లు హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు. ప్రస్తుతం దరఖాస్తుదారుల అభ్యర్థనలను పరిశీలిస్తున్నామని, కొన్నింటిని తిరిగి సమీక్షిస్తున్నామని వివరించారు. ఇళ్ల కేటాయింపు పత్రాలు పొందిన వారిలో 3,271 మంది ఇప్పటికే తొలి విడత వాయిదా చెల్లించినట్లు బోర్డు వెల్లడించింది. చాలా నియోజకవర్గాల్లో 60 శాతానికి పైగా దరఖాస్తుదారులు చెల్లింపులు పూర్తి చేసినట్లు స్పష్టం చేసింది.

# సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బొనాంజా?

రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్? ఇవ్వాలని నిర్ణయించింది.దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్?ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్? రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు.

# బోగస్ ఫారం-7లపై చర్యలు తీసుకోండి

అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఫారం-7ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి అధికారులకు జారీ చేశారు. కొన్నిచోట్ల భారీగా బోగస్ ఫారం-7 ఇచ్చినట్లు సమాచారం. ఓట్ల తొలగింపు కోసం బోగస్ ఫారం-7 సమర్పిస్తే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం-7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జరిపింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం-7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం-6 ఇతర అప్లికేషన్‌లలో కూడా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ఎల్లుండితో ముగియనుంది. సీఈవోకి కాంగ్రెస్ ఎన్నికల విభాగం ఫిర్యాదు

# మేడిపల్లిలోని నగల షాపులో భారీ చోరీ




మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. క్యారెట్ లేన్ జ్యువెల్లరీ షాపులోకి చొరబడిన దొంగలు, సుమారు రూ.3 కోట్ల విలువైన ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పరిధిలోని క్యారెట్ లేన్ జ్యువెల్లరీ షాపులో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. దుండగులు ఎత్తుకెళ్లిన ఆభరణాల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని చెబుతున్నారు. అర్ధరాత్రి దుకాణం షట్టర్ తొలగించి షాపులోకి ప్రవేశించిన దుండగులు వజ్రాలు, నగలతో పాటు బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు.చోరీ ఘటనపై సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ చోరీలో ఏడుగురు నిందితులు పాల్గొన్నారని, రాజస్థాన్ నుంచి వచ్చిన ముఠా దొంగతనానికి పాల్పడి ఉంటుందని అనుమానిస్తున్నారు. 6 నెలల క్రితమే మేడిపల్లిలో ఈ క్యారెట్ లేన్ జ్యువెల్లరీ షాపు ప్రారంభమైందని నిర్వాహకులు తెలిపారు.

# అంతస్తుల నిర్మాణం సాగుతున్నా

-అధికారుల మౌనం ఎందుకు?
-మాదాపూర్ సర్కిల్-50 పరిధిలో ప్లాట్ నంబర్ 2-56/9సి/11 పై అనుమతులపై అనుమానాలు..
-ఆర్టిఐ కి 35 రోజులు దాటినా సమాచారం శూన్యం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ మాదాపూర్ సర్కిల్--50లో భవన నిర్మాణ నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయ్యప్ప సొసైటీ, ఎస్‌బీఐ అధికారుల కాలనీ, సిద్ధి వినాయక నగర్‌లోని ప్లాట్ నంబర్ 2-56/9సి/11లో బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ, నిర్మాణ దశలోనే జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఉన్నాయా? మంజూరైన అనుమతులకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? అదనపు అంతస్తులకు అనుమతి ఉందా? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై స్పష్టత కోరుతూ సమాచార హక్కు చట్టం--2005లోని సెక్షన్ 6(1) కింద దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. అయితే దరఖాస్తు సమర్పించి 35 రోజులు గడిచినా సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆర్టిఐ చట్టం ప్రకారం సాధారణంగా సమాచారం కోరిన దరఖాస్తుపై 30 రోజుల్లో నిర్ణయం తీసుకుని సమాచారం అందించాల్సి ఉంటుంది.

**ఆర్టిఐ కి స్పందన లేకపోవడంపై ప్రశ్నలు**

ఒకవైపు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు ఉండగా, మరోవైపు నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, ప్లాన్, అంతస్తుల వివరాలు, అధికారుల తనిఖీలు, నిబంధనల ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని కోరిన ఆర్టిఐ దరఖాస్తుకు కూడా సమాధానం రాకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. నిర్మాణానికి సంబంధించి అనుమతి ఉందా లేదా? అనుమతి ఉంటే ఎన్ని అంతస్తులకు మంజూరు చేశారు? ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవనం మంజూరైన ప్లాన్‌కు అనుగుణంగా ఉందా? స్థలాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎప్పుడు తనిఖీ చేశారు? తనిఖీ చేసి ఉంటే ఏం గుర్తించారు? నిబంధనల ఉల్లంఘన ఉంటే ఎలాంటి నోటీసులు జారీ చేశారు? చర్యలు తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు? అనే ప్రశ్నలకు అధికారులే స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. జీహెచ్ఎంసీ అధికారిక పత్రాల్లో టౌన్‌ప్లానింగ్ విభాగానికి జోనింగ్, భవన నిర్మాణ నిబంధనలు తదితర అంశాలతో పాటు భవన అనుమతుల వ్యవహారాల్లో బాధ్యతలు ఉన్నట్లు పేర్కొంది. చట్టానికే స్పందన లేకపోతే.. ప్రజలకు సమాధానం ఎవరు? సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వ వ్యవహారాల్లో పారదర్శకత కోసం కల్పించిన హక్కు. 30 రోజుల వ్యవధి దాటినా సమాచారం ఇవ్వకపోతే, దరఖాస్తుదారుడు సంబంధిత మొదటి అప్పీల్ అధికారిని ఆశ్రయించవచ్చు. ఈ నేపథ్యంలో ప్లాట్ నంబర్ 2-56/9సి/11లో జరుగుతున్న నిర్మాణంపై జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, మంజూరైన ప్లాన్, నిర్మాణంలో ఉన్న అంతస్తులు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఆర్టిఐ దరఖాస్తుకు 35 రోజులు దాటినా సమాధానం ఎందుకు రాలేదు? నిర్మాణంపై అధికారులు ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకున్నారు? అనుమతులు లేకుండా లేదా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లయితే ఎందుకు అడ్డుకోలేదు? ఇవన్నీ అధికారికంగా వెల్లడైతేనే ఈ వ్యవహారంపై నెలకొన్న అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది..

# జైపూర్ లో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు

-అడవులను కాపాడుదాం వన్యప్రాణులను సంరక్షిద్దాం
-ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామకృష్ణ సర్కార్

జైపూర్, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక:





వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా జైపూర్ మండల కేంద్రంలో ని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అడవులు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ మరియు జీవవైవిధ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. చక్కటి సమాధానాలు అందించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అటవీ శాఖ తరపున సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. విద్యార్థుల అదేవిధంగా విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేలా డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించారు. ఈ డ్రాయింగ్ పోటీలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు వసంతలక్ష్మి, కే.రమేష్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ఫణిబాల ఇతర ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల కృషి చేయాలి

-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 5:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఈరోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ-ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త సమన్వయంతో పని చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి సర్వోత్తమ్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, పట్టభద్రుల ఓటు నమోదు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, పట్టణ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కేతిపల్లి శిరీష ఆధ్వర్యంలో ఇప్పలపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:( తెలంగాణ పత్రిక): అక్టోబర్ 5



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కేతపల్లి తిరుపతి రెడ్డి, మరియు గ్రామ సర్పంచ్ కేతపల్లి శిరీష ఆధ్వర్యంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు. మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎన్ ఆర్ సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని ఆహ్వానించి పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు (మాజీ) కేతిపల్లి శ్రీనివాస్ రెడ్డి ,పిన్నింటి సాంబశివరెడ్డి, కూతురు బుచ్చయ్య,చల్ల రవీందర్, దోనగొని శ్రీనివాస్,సలాలి మహేందర్, గుర్రపు స్వామినాథం, నిమ్మతి రాజు,తోడేటి నరేష్ (రాజబాబు),సరిగొమ్ములకొమురయ్య(చైర్మన్) భామండ్ల పెల్లి నరసయ్య, దూడపాక మొగిలి పద్మ (బొడ్డు), దూడపా అరుణ, గుర్రపు పూల, దూడపాక పూల, దూడపాక సంగీత, దూడపాక సమాధానం, దూడపాక ప్రవీణ్, తోడేటి రాజు (ట్రాక్టర్), ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు దూడపాక మొగిలి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సరి గొమ్ముల నరేందర్, వార్డు సభ్యులు దూడపాక రాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల్ పడమటి తండా గ్రామపంచాయతీ కి చెందిన పాల్త్యావత్ రాములు సన్నాఫ్ డాక్య శనివారం సాయంత్రం చుక్కాపూర్ దగ్గర రోడ్డు యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి గారు 4000 రూపాయలను ఆర్థిక సాయం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పడమటి తండా మాజీ ఉపసర్పంచ్ , కొర్ర శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాత్లావత్ హరి నేనావత్ దేవానంద్ కొర్ర ఆనంద్ సభావత్ భాను డాక్యా నాయక్ వంశీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల చేయాలి



కరీంనగర్ అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈరోజు కరీంనగర్లోని వాగేశ్వరి డిగ్రీ కాలేజ్ సెమినార్ హాల్లో జరిగిన బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చేస్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం లో తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పాల్గొని తను మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని తను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి విద్యార్థులకు సపోర్టుగా మాట్లాడడం జరిగినది.

### గుండెపోటుతో చికిత్స పొందుతున్న కమ్లి కి గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక



వెల్దండా మండలం:- నారాయణపూర్ తండాకు చెందిన బాణావత్ కమ్లి గారు గుండెపోటుతో బాధపడుతూ మన్నెగూడలోని ఓ ప్రవైట్ హిస్పిటల్ లో చికిత్స పొందుతు న్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు ఆసుపత్రికి వెళ్లి కమ్లి గారిని పరామర్శిం చారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5,000/- రూపాయలు భర్త శంకర్ నాయక్ గారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్, శ్రీను, బర్కం గణేష్,మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ ప్రాజెక్టు-వెల్చాల్ సెక్టార్- గట్టిప్పలపల్లి లో 9 వ జాతీయ పోషణ మాంసం

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక







ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ శాంతి రేఖ పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి “మన అంగన్వాడి మన బాధ్యత” ఉద్దేశించి. సమతుల ఆహారము మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం . గర్భిణీ స్త్రీ పోషణ పై శ్రద్ధ బాల్య సంరక్షణ పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు వివరించారు ఈ కార్యక్రమంలో సామాజిక వేడుకలు. గర్భిణికీ ఆహారం అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వ హి ంచారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం గట్టు ఇప్పల పల్లి పిహెచ్సి డాక్టర్ సైదమ్మ. సూపర్వైజర్ తిరుమల గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ఉష శ్రీ సునీత ఖఅఎం అంగ న్వాడి టీచర్లు ఆశాలు గ్రామ మహిళలు కిశోర బాలికలు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి

- ఓట్ల అక్రమాలపై ఆరోపణలు.. -ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమించాలి



**ఆత్మకూరు, అక్టోబర్ 05 (తెలంగాణ పత్రిక):**
కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్‌తో కలిసి ఆయన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం తన గుప్పిట్లోకి తీసుకుని ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ఉద్యమించాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల్ల కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పల్లె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మెదక్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ గా సంతోష్

**పాపన్నపేట, అక్టోబర్ 05:(తెలంగాణ పత్రిక)**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ విభాగ్ అభ్యాస వర్గ సమావేశాలు ఈనెల 3,4 తేదీల్లో దుబ్బాక నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్గా పాపన్నపేటకు చెందిన సంతోష్ ను నియమించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మెదక్ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా, రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం చేస్తానని, భవిష్యత్తులోనూ అనేక ఉద్యమాలు చేపడుతూ జాతీయ పునర్నిర్మాణం కోసం పనిచేస్తానని సంతోష్ పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## యూనియన్ బ్యాంక్ అకౌంట్లు ప్రారంభం



**పాలకుర్తి అక్టోబర్05(తెలంగాణ పత్రిక):**
జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామ పంచాయతీలో ప్రజలకి నూతన యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ వారు అకౌంట్స్ ప్రారంభిచారు. ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నవ్య శ్రీ, మార్కెటింగ్ ఆఫీసర్ నవీన్ మరియు గ్రామ సర్పంచ్ మాచెర్ల స్వరూప పుల్లయ్య, ఉపసర్పంచ్ కళ్యాణ్,వార్డు సభ్యులు ప్రేమ్ కుమార్ అప్రైజర్ విష్ణుమూర్తి, గందె సోమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గడ్డం వెంకట్ స్వామి (కాక)కి ఘనంగా నివాళులు



**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**
ఈరోజు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) 97వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి చొప్పదండి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్నో నిధులు తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎంతో కృషి చేసినారు అని కొనియాడినారు ఈ కార్యక్రమంలో మేడిపల్లి సత్యంతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నివాళులు అర్పించారు

# ప్రభుత్వ భూమి కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు

**మంచాల అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక):-**
మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలోని సర్వే నంబర్ 22 లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఉపసర్పంచ్ మైలారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.సర్వే నంబర్ 22లోని ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు సెలవు దినాలు,అర్ధరాత్రి సమయాలను ఉపయోగించుకుని అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామ ప్రజల తరఫున కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయాన్ని ఇప్పటికే సంబంధిత ఎమ్మార్వో,రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు.గతంలో ఈ యొక్క భూమిలో 16 నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని,వాళ్లకు పట్టాలు వచ్చాయని ఆ భూమిని ఇల్లు లేని పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి,విషయం



పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మైలారం శ్రీనివాస్,కందుకూరి నాగేష్,మైలారం నిర్మల,కొప్పు అండాలు,వంగల మమత,సయ్యద్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్ నూతన పాక్స్ చైర్మన్ తంగెళ్ల రమేష్ పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం





-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక):**
అల్లిపూర్ పాక్స్ చైర్మన్‌గా తంగెళ్ల రమేష్ పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు రైతులు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, సర్పంచ్ గౌతమి వెంకటరెడ్డి ఇటిక్యాల పాక్స్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ పాక్స్ డైరెక్టర్లు అడమాల కొండల్ రెడ్డి పల్లి ఎల్లయ్య దావనపల్లి నర్సయ్య లోకిని రాజేందర్ దూలూరి సుజాత దాసారపు వేణురావు మహమ్మద్ రాయబోసు ఆకుల రాజేశం ఎవుసం నర్సయ్య షేరి బాలయ్య, ఎనుగుల మల్లేశం మంగళారం వరమ్మ నాయకులు కోల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముఖీద్ సర్పంచులు గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులు విధులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలి





-గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం
-ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్
-నంగునూరు మండలంలో వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**నంగునూరు, అక్టోబర్ 5(తెలంగాణ పత్రిక):**
గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి వార్డు సభ్యులు తమ విధులు, బాధ్యతలు, అధికారాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. శ్రీనివాస్ అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు అక్టోబర్ 5 నుంచి 16వ తేదీ వరకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిపాలనలో వార్డు సభ్యులు కీలకమైన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలకు అత్యంత సమీపంగా ఉండే ప్రజాప్రతినిధులుగా వారి సమస్యలను తెలుసుకుని గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత వార్డు సభ్యులపై ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో భాగస్వాములు కావాలని సూచించారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం**

గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, చెత్త నిర్వహణ, పచ్చదనం, ప్రజారోగ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని కోరారు. గ్రామాభివృద్ధికి అవసరమైన అంశాలను సమావేశాల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన వారికి వాటి ప్రయోజనాలు అందేలా సహకరించాలని సూచించారు.

**శిక్షణలో పలు అంశాలపై అవగాహన**

శిక్షణా కార్యక్రమంలో వార్డు సభ్యులకు వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామ పంచాయతీ పాలన, పంచాయతీ సమావేశాల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా సమస్యల గుర్తింపు, పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అధికారులు అందించే శిక్షణను శ్రద్ధగా స్వీకరించి, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆచరణలో పెట్టాలని ఎంపీడీవో కోరారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ ప్రభాకరరావు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, శిక్షణా సిబ్బంది, వివిధ గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అక్టోబర్ 5 నుంచి 16వ తేదీ వరకు జరిగే శిక్షణను వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులు ఆకాంక్షించారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం

-ఖానాపూర్‌లో పోషణ మాసం అవగాహన కార్యక్రమం

**నంగునూరు, అక్టోబర్ 5(తెలంగాణ పత్రిక):**
పోషణ మాసం సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూ రు మండలం ఖానాపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం పోషణ మాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ బల్ల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏసీడీపీఓ హరిత ముఖ్య అతిథిగా హాజరై తల్లులకు పోషకాహా రంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ హరిత మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో అందుబాటులో లభించే ఆకుకూ రలు, తాజా కూరగా యలు, పప్పు దినుసులు, ఇతర ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించా రు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం



ద్వారా రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారిం చవచ్చని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందిస్తున్న బాలామృ తంతో తయారు చేయగల వివిధ రకాల పోషకాహార వంట కాల గురించి తల్లులకు వివరిం చారు. బాలామృ తాన్ని పిల్లలకు రుచికరంగా, పోషక విలువలు తగ్గకుండా వివిధ రకాల వంటకాల రూపంలో అందించే విధానా లను ప్రదర్శించి అవగాహన కల్పించారు. "పోషకా హారం ప్రతి ఇంటి హక్కు -- ఆరోగ్యకరమైన బాల్యం ప్రతి కుటుంబ లక్ష్యం" అనే సందేశంతో కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా గ్రామంలోని గర్భిణీలకు శ్రీమంతం నిర్వహిం చారు. మాతృ ఆరోగ్యం, గర్భస్థ శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన తల్లులతో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రకళ, విజయ, సూపర్‌వైజర్ రమాదేవి, ఐసీపీఎస్ రమేష్, అంగన్‌వాడీ టీచర్ రేణుక, ఆయా, ఆశ కార్యకర్త రాజమణి, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉద్యోగ మేళా

**-27 మంది అభ్యర్థుల ఎంపిక**

**జగిత్యాల పట్టణం, తెలంగాణ పత్రిక అక్టోబర్ 5:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ఆధ్వర్యంలో తెలంగాణ నైపుణ్య విజ్ఞాన కేంద్రం, ఉద్యోగ నియామక విభాగం, ఎస్‌కేఎస్ఎస్ కార్తికేయ భద్రతా సేవల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాల కోసం మొత్తం 55 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 27 మందిని ఆయా సంస్థల ప్రతినిధులు ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులు వెంటనే విధుల్లో చేరాల్సి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.19,288 వేతనంతో పాటు వసతి భత్యంగా రూ.2,000, హాజరు భత్యంగా రూ.1,500 చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ మేళాను విజయవంతంగా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్‌కేఎస్ఎస్ కార్తికేయ భద్రతా సేవల సంస్థ అధినేత కె.ఎన్.డి. మూర్తిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానిం




చింది.కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. ప్రమోద్ కుమార్, ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ జి. చంద్రయ్య, నైపుణ్య విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త జి. నీరజ, ఉపాధ్యాయులు జి. తిరుపతి, అధ్యాపకులు ప్రొఫెసర్ వి. వరప్రసాద్, నాణ్యతా ప్రమాణాల సమన్వయకర్త డాక్టర్ ఎన్. వాసవి, విద్యా సమన్వయకర్త జి. రాంచంద్రమ్, జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ డి. సుజాత, చరిత్ర విభాగాధిపతి ఎస్. మల్లికార్జున్, సిబ్బంది కార్యదర్శి డాక్టర్ ఎన్. సంగీత రాణి, డాక్టర్ జి. శ్రీలత, డాక్టర్ జమునతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపు పగిలి వరి పొలంలోకి వృథాగా పోతున్న తాగునీరు





**-అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించడం లేదని రైతు ఆవేదన!**

**తెలంగాణ/ పత్రిక (అక్టోబర్ 05)**

మిషన్ భగీరథ పైపు పగిలి వృధాగా రైతు వరిషన్లోకి వెళుతున్న త్రాగునీరు ఈ విషయంపై అధికారులకు దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని రైతు పేర్కొన్నారు ఓదెల మండలంలోని నాంసానిపల్లె గ్రామ శివారులో మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో ఈరవేన ఓదయ్య వ్యవసాయ బాయి సమీపంలో గత వారం రోజుల క్రితం పైపులైను పగిలి వృధాగా వరి పొలాలకు. పోతున్న నీరు చూసి రైతు ఈరవేన ఓదయ్య అధికారులకు. సమాచారం .అందించిన స్పందించడం లేదని వరి పొలాలకు ఎక్కువ నీరు ఉండడం వల్ల విపరీతంగా దోమ రావడంతో పొరలకు అపార నష్టం జరిగే అవకాశం ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని రైతు పేర్కొన్నారు

. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన మిషన్ భగీరథ పథకం అధికారుల నిర్లక్ష్యానికి గురవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైపులైన్ పగిలిపోవడంతో భారీగా తాగునీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ నుంచి నీరు సమీప పొలాలలోకి ప్రవహిస్తూ విలువైన తాగునీరు వృథా అవుతోంది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు పైపులైన్ లీకేజీతో నీరు వృథా అవుతుండటం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగిలిన పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# భాజపా ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం

**పాలకుర్తి అక్టోబర్05 (తెలంగాణ పత్రిక):**

బిజెపి నాయకుల సమావేశం భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ దేశానికి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశ ప్రధానిగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా దేశ ప్రజలకు సేవ చేయటంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 7వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సేవా జ్యోతి ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున



పాలకుర్తి మండల కేంద్రం నుండి మోడీ అభిమానులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చెయ్యాలని కోరారు. అదేవిధంగా ఖమ్మం-వరంగల్- నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమంలో బిజెపి నాయకులు చురుగ్గా పాల్గొని ఎక్కువ ఓట్లు నమోదు చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎస్ . టి మోర్చా జిల్లా అధ్యక్షులు లకావత్ రవి నాయక్,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, మండల ఉపాధ్యక్షులు పబ్బ సంతోష్,మామిండ్ల వెంకన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు తండా వినయ్ మండల కార్యదర్శి బోనగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవసని కృపాకర్, చిక్కుడు అశోక్, వేమునూరి శ్రీనివాస్, చిలుముల్ల శ్రీకాంత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 18గంటలు నిరంతర విద్యుత్ ఇవ్వాలి జూలకంటి

**-రైతులకు సకాలంలో యూరియా ఎరువులు అందివ్వాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి**

**మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 5:(తెలంగాణ పత్రిక):-**

రాష్ట్రంలో బోర్లు, బోరు బావుల కింద ఖరీఫ్ సీజన్లో వేసిన వరి పైర్లు కరెంటు అందక ఎండిపోతున్నాయని ప్రభుత్వం అట్టి పంటలను కాపాడేందుకు నిరంతరంగా 18గంటల విద్యుత్తును సరఫరా చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా ఎరువులను అందించాలని దానికి సంబంధించిన యాప్ను పునరుద్ధరించాలని కోరారు. ఖరీఫ్ సీజన్ అయిపోయినందువల్ల యూరియా అవసరం లేదని ప్రభుత్వం భావించినందు వల్లే యూరియా యాప్ పనిచేయటం లేదని వెంటనే యాప్ ద్వారా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎకరానికి 30 నుండి 40వేల పెట్టుబడితో ఖరీఫ్ లో వరిని సేద్యం చేస్తున్నారని అది పొట్ట దశకు చేరుకున్నదని ఈ సమయంలో నీరు అవసరం ఉంటుందని అందుకే ప్రభుత్వం నిరంతరం కరెంటు ఇచ్చి రైతుల్ని రక్షించాలని కోరారు. ప్రభుత్వం పేరుకు మాత్రమే 24 గంటలు కరెంటు ఇస్తున్నామని చెప్పడం తప్ప వాస్తవానికి 12 గంటలు కూడా రావడంలేదని ఇది వాస్తవమైన విషయమని తెలిపారు. అరకొరగా ఇచ్చే కరెంటుతో మొదటిమడికే నీళ్ళు అందుతున్నాయని మిగిలిన పొలం అంతా ఎండిపోతుందని ఈ దశలో నిరంతరంగా కనీసం 18 గంటలైన కరెంటు ఇస్తే రైతులు కొంతలో కొంతైనా అప్పుల బారి నుండి బయటపడతారని



సూచించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల బావుల్లో నీరు లేకపోయినా ఉన్నటువంటి బావుల కింద సేద్యమయ్యే పంటలకు కరెంటు సరఫరా ఆటంకంగా తయారైందని అందుకే ప్రభుత్వం కరెంటు సరఫరా చేసి రైతుల్ని కాపాడాలని అన్నారు. అదే విధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 53 7.9 అడుగుల వరకు నీరు ఉన్నందువల్ల ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తాగునీటి అవసరాలకు కూడా తీర్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు. ఆయనతోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వినోద్ నాయక్, సిపిఎం పట్టణ కార్యదర్శి భావండ్ల పాండు, నాయకులు రామ్మూర్తి, టాప్రా నాయకులు నూకల జగదీష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన కల్వకుర్తి BRSV నాయకులు





**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక**

కల్వకుర్తి నియోజకవర్గ దీ=ూ విద్యార్థి విభాగం ముఖ్య నాయకులు, పార్టీ ముఖ్య నేతలు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో BRS పార్టీ సీనియర్ నాయకులు, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా BRS విద్యార్థి విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువతను ప్రోత్సహిస్తామని, యువత ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని హరీష్ రావు గారు హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విద్యా సంస్థల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు మరియు ఉద్యోగులు బాధ్యతాయుతంగా, నిజాయితీగా పనిచేసేలా కృషి చేస్తామని దీ=ూఎ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ దీ=ూఎ యువ నాయకుడు తరుణ్ రాథోడ్ గారు మరియు టీమ్, పార్టీ బలోపేతం, విద్యార్థుల హక్కులు మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం న్యాయంగా, నిజాయితీగా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ ముఖ్య నాయకులు, BRSV యువ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బొంరాస్‌పేట్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**బొంరాస్‌పేట్ (అక్టోబర్ 05) తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

మండలంలో కళ్యాణలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 57 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుతోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కొడంగల్ ఇంచార్జి తిరుపతి రెడ్డి, కాడా అధికారి, గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, సర్పంచ్ వీరేశలింగం నార్య నాయక్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహ సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

# ముస్తఫానగర్ లో బతుకమ్మ ఘాట్ స్థల పరిశీలన



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 5**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామస్తులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు మండల తహసిల్దార్ మారుతి రెడ్డి స్పందించి ఆర్ఐ జిపిఓ లను స్థల పరిశీలన చేశారు ముస్తఫానగర్ గ్రామ శివారులో బతుకమ్మ ఘాట్ ఆటస్థలం పరిశీలించిన ఆర్ఐ జిపిఓ లు సానుకూలంగా స్పందించారు ఇట్టి పరిశీలన కార్యక్రమంలో ముస్తఫానగర్ బతుకమ్మ జాగృతి సంస్థ అధ్యక్షులు గౌరీ గారి నాగరాజు గౌడ్ వార్డు సభ్యులు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షుడు బండ రమేష్ సభ్యులు కుడుకల తిరుపతి బండ రవికుమార్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో ఇద్దరి మృతి

-పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్.5 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామానికి చెందిన మద్దూరి పెంటయ్య గారు అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా ఆమనగల్లు సమీపంలోని మేడిగడ్డ గ్రామానికి చెందిన వడ్త్యావత్ హుని గారు కూడా అనారోగ్యంతో మృతి చెందారు. ఇద్దరి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు మృతుల కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, వారి బాధలో భాగస్వాములమని తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్ రమేష్ యాదవ్ రాకేష్ జంగయ్య గారు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం, ప్రభుత్వ అవసరాలకు ఎన్ని ఎకరాల భూమిని తీసుకున్నారు

-తెలంగాణ భూభారతి సమితి జిల్లా అధ్యక్షులు మంద సాంబయ్య..







జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 5

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం ఎన్ని ఎకరాల భూమిని పేద ప్రజల వద్ద నుంచి తీసుకున్నారని మంద సాంబయ్య ప్రజావాణిలో ఆర్టిఐ కింద దరఖాస్తు చేసినారు. అట్టి వివరాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్ని ఎకరాల అసైన్ ల్యాండ్ ఉంది? వాటి వివరాలు, సీలింగ్ మిగులు భూములు ఎన్ని ఎకరాలు ఉంది?వాటి వివరాలు? భూదాన్ భూములు ఎన్ని ఎకరాలు?ఉన్నాయి వాటి వివరాలు ప్రభుత్వ అసైన్డ్ భూములు పేదలకు ఇచ్చినది ఎన్ని ఎకరాలు. ఎల్ ఎ ఆక్ట్ కింద ఇచ్చిన భూములు ఎన్ని ఎకరాలు? వాటి వివరాలను ప్రతి రకంలో మండలాల వారీగా, గ్రామాల వారిగా సర్వే నెంబర్లతో సహా జాబితా కావాలని అంతేకాకుండా ప్రతి రకంలో పేదలకు ఎన్ని ఎకరాల పట్టాలిచ్చారు ఎన్ని ఎకరాలు ఇంకా ప్రభుత్వం దగ్గర ఉంది ఎన్ని ఎకరాలు అక్రమాలకు గురయింది వాటి యొక్క వివరాలు అసైన్డ్ భూములు రిజిస్టర్ కానీ కాపీ రికార్డులను ఇవ్వాలని ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చారు. వాటి వివరాలు కాపిలతో సహా ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూభారతి సమితి మండల అధ్యక్షులు నిమ్మల భద్రయ్య, కట్కూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 5:



ప్రజావాణి ద్వారా అందుతున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 67 ఫిర్యాదులు, వినతులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డీఆర్వో కె. వై. ప్రసాద్, ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతపై పోస్టుకార్డు ఉద్యమం





-ఆరోగ్య కార్డులు...ఇండ్ల స్థలాలు...గౌరవ వేతనాలు వెంటనే మంజూరు చేయాలి.
-టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా నాయకులు హరికృష్ణ రెడ్డి.
-రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం.
-తెంజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వరికుప్పల అశోక్.

ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 05(తెలంగాణ పత్రిక):-

జర్నలిస్టుల ఆరోగ్య భద్రత,సంక్షేమం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (హెచ్-143)ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రికి పోస్టుకార్డుల ద్వారా తమ సమస్యలను తెలియజేస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్లను చేరవేశారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (హెచ్-143) తెంజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వరికుప్పల అశోక్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు.ఎండ,వాన,రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు.జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు అందించాలని,అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని,జర్నలిస్టులకు గౌరవ వేతనాలు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అనేక సంవత్సరాలుగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం లభించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఆరోగ్య భద్రత,సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో భాగంగానే పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టామని అశోక్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.జిల్లా నాయకులు హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ...జర్నలిస్టులకు ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు మంజూరు చేసి,2వ విడత అక్రిడేషన్ కార్డులు కూడా వెంటనే మంజూరు చేసి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా సీరియస్‌గా తీసుకోవాలి.హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాలు,గౌరవ వేతనాలతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పెండింగ్ సమస్యలన్నింటినీ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే తదుపరి దశల్లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) యూనియన్ జనరల్ సెక్రెటరీ మొలుగు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు హనుమంతు సుదర్శన్,ఆంజనేయులు,కోశాధికారి నరేందర్ రెడ్డి,సురమోని బాబు,తెంజు జనరల్ సెక్రెటరీ ఆముదాల సందీప్,ఆర్.కృష్ణ యాదవ్,జిల్లా నాయకులు చెరుకూరి మహేందర్,చెరుకూరి రాజు,ఎట్టి లక్ష్మయ్య,మహేందర్ గౌడ్,చెరుకూరి మల్లేష్,ముచ్చర్ల నాగేష్,అల్లంపల్లి సురేష్,సురేష్ యాదవ్,గుండెమోని రాఘవేందర్, మహేష్ చారి,గోపాల్,రామ్ చందర్,శ్రీకాంత్ రెడ్డి,మేకల సురేష్,దుర్గేష్ పాల్గొని ప్రభుత్వానికి పోస్టుకార్డులు పంపించారు.

## పత్తి మిల్లులు , సిసిఐ ఏకకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

-రైతు సంఘం ఆధ్వర్యంలో తసిల్దార్‌కు మెమోరాండం అందజేత

పాలకుర్తి,అక్టోబర్05(తెలంగాణ పత్రిక):

జిల్లాలోని అన్ని పత్తి మిల్లులలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వము సిసిఐ ద్వారా పత్తి మిల్లులలో ఏకకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లి సంపత్ డిమాండ్ చేశారు. పాలకుర్తి తాసిల్దార్ ఎస్. సరస్వతి కి వినతిపత్రం అందజేసిన అనంతరం



సంపత్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎలినో ప్రభావంతో ప్రతి పంట పూర్తిగా దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు అన్నారు. పంట తగ్గిపోయిన కారణంగా ప్రభుత్వము రైతులను ఆదుకొనుటకు తక్షణమే పరిష్కార మార్గం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతి పంటకి ఇచ్చే మద్దతు ధరకు అదనంగా 450 రూపాయలు రైతులకు ప్రతి క్వింటాల్కు చెల్లించాలనీ తెలిపారు. అదేవిధంగా రైతులు తమ పండించిన పత్తి పంటను దగ్గరలోని అందుబాటులో ఉన్న ఏ ప్రతి మిల్లులోనైనా అమ్ముకొనుటకు అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎదునూరి మదార్, పనికిర భాస్కర్, నాయిని శ్రీను, జక్కుల శోభన్ బాబు, భాష బోయిన కుమార్, వేల్పుల కొమురయ్య, కాకర్ల పద్మ, చిట్యాల సంధ్యారాణి, కొమరమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి కుట్టుమిషన్ల వితరణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గంభీరావుపేట సంఘము క్రిప్కో కంపెనీ యందు క్లస్టర్ విలేజ్ గా ఎంపికైనందున దానిలో భాగంగా క్రిప్కో కంపెనీ 2 కుట్టుమిషన్లను డిగ్రీ కాలేజ్ వారికి పంపిణీ చేశారు ఇందులో భాగంగా గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు వేషాల వెంకటి డైరెక్టర్లు ముచ్చ ఆనందం గుని బుచ్చయ్య ముత్యాల మల్లారెడ్డి సంఘం కార్యదర్శి రాజి రెడ్డి సిబ్బంది క్రిభ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ మనోజ్ కుమార్ రెడ్డి జిల్లా మేనేజర్ హరీష్ హాజరయ్యారు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్లు స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయిస్తూ వారికి కుట్టు మిషన్ నేర్చుకోవడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఇదొక ఆర్థిక వనరుగా మారుతుందని ప్రతి సంవత్సరం కుట్టు




మిషన్లపై డబ్ల్యూసి కోఆర్డినేటర్ వి వాణి సర్టిఫికెట్ కోర్స్ నిర్వహిస్తున్నారని తెలియజేశారు కుట్టుమిషన్లు వితరణ చేసినందుకు ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు డైరెక్టర్లు కార్యదర్శి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులులు పాల్గొన్నారున

## జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి

-కాంగ్రెస్,సిపిఐ,మాస్ లైన్,న్యూడెమోక్రసీ, బీఎస్పీ మరియు మైనార్టీ సంఘాల డిమాండ్

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, సిపిఐ మాస్ లైన్, న్యూడెమోక్రసీ, బీఎస్పీ, మైనార్టీ, బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి గాంధీ విగ్రహం నుండి బస్టాండ్ దాకా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమానికి మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు,మాస్ లైన ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి,బిఎస్పి మండల అధ్యక్షులు ప్రసాద్, న్యూడేమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు లు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల కమిషన్ ప్రతి రాష్ట్రంలో లక్షలాది మంది ఓటర్లను తొలగిస్తూ ఎస్ఐఆర్ అనే విధానాన్ని ప్రవేశపెట్టి ఓటర్లను తొలగించి బిజెపి పార్టీకి




అనుకూలమైన విధానాన్ని అవలంబిస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల కమిషన్ను నిర్ణయించే విధానాన్ని కూడా మార్చి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి చేర్చి బిజెపి ఓటు చోరీ కార్యక్రమానికి ప్రయత్నం చేస్తున్నదని ఈ విధానం ద్వారానే పశ్చిమ బెంగాల్లో అధికారాన్ని సాధించిందని, భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు కూడా ఓటు హక్కు ఉండే హక్కు ఉండదని సుప్రీంకోర్టు కూడా తెలియజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా జ్ఞానేష్ కుమార్ పదవి నుంచి తప్పుకోవాలని ప్రతిరోజు నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉన్న పదవిని వదిలిపెట్టకుండా తన తోటి కమిషనర్ల మాటలు వినకుండా ఏకపక్ష నిర్ణయాలు చేసుకుంటూ దేశంలో ఒక కొత్త వింత పోకోడలను సృష్టిస్తున్నారని ఈ విధానాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా జ్ఞానేష్ కుమార్ వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని లేకపోతే ఉద్యమాలు తీవ్రతను చేసి బిజెపి ఏకపక్ష ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగడతామని తెలియజేయడం జరిగింది. వెంటనే దేశవాపితంగా ూ × = విధానాన్ని రద్దుచేసి రద్దు చేసిన ప్రతి ఓటర్ను మళ్ళీ చేర్చాలని ఈ సందర్భంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజని, మున్సిపల్ మాజీ చైర్మన్ రామచంద్రయ్య, టౌన్ మాజీ అధ్యక్షులు సోమ రాజశేఖర్, సిపిఐ నాయకులు హోమా బిక్షపతి, బందు మహేందర్, గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ ఊడుగుల రాములు జక్కుల యాకయ్య శ్రీరాం పుల్లయ్య,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ముద్దసాని సురేష్, బీఎస్పీ నాయకులు ప్రసాద్, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం నాయకులు బంధు వెంకన్న.వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు గ్రామపంచాయతీ సభ్యులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

# రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి





-80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి
-రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
-విస్తరణ పనులు పూర్తి చేసే అవకాశం అదృష్టం
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై ఐడీఓసీలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం
-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -05, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, 80ఫీట్ల రోడ్డు నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయం తదితర నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సోమవారం వివరించగా, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమీక్షించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని సూచించారు. ప్రస్తుత భక్తుల రద్దీ .. భవిష్యత్తులో రద్దీకి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఒక్కో పనికి గడువు విధిస్తూ వాటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారని, నిధులు మంజూరు చేస్తున్నారని, పనుల ప్రక్రియపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని వెల్లడించారు ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని సూచించారు.రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న పుష్కరాలకు సంబంధించి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటక రంగం విస్తరించేలా ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం పనులు చేయిస్తుందని పేర్కొన్నారు. సమ్మక్క సారక్క ఆలయానికి భక్తులు నిరంతరం వెళ్లేలా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందని స్పష్టం చేశారు. అధికారులు అన్ని పనులు నిర్ణీత గడువులోగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని, 80 ఫీట్ల రోడ్డును పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు పూర్తి చేసే అవకాశం రావడం అదృష్టమని, దీనిలో అధికారులు పూర్తిస్థాయిలో భాగస్వాములై పూర్తి చేయాలని సూచించారు. శ్రీ విధుశేఖర భారతి స్వామి, సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ విస్తరణ పనులను చేయాలని ఆదేశించారు.అధికారులందరూ ఈ పనులు తమవిగా భావించి పూర్తిస్థాయిలో నిమగ్నమై వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. జిల్లాలోని కార్మిక, ధార్మిక ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వివరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రతి వారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. వాటిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ.. పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులకు సూచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి అధికారి తన బాధ్యతల కాలంలో ఆలయ నిర్మాణం పనుల్లో భాగస్వామ్యులు కావడం ఎప్పటికీ గుర్తు ఉండిపోతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఈఈ భీమ్లానాయక్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎం శ్రీనివాస్, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వీటీఏడీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5

గోదావరి పుష్కరాలు--2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ధర్మపురి, కోటిలింగాల తదితర పుష్కర ఘాట్ల వద్ద రహదారులు, తాగునీరు, పారిశు



ధ్యం, విద్యుత్, వైద్యం, పార్కింగ్, భద్రత వంటి మౌలిక వసతులను ముందుగానే పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ధర్మపురి ప్రాంతంలో వివిధ శాఖల పనులకు ప్రభుత్వం రూ.226.41 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మపురి, వెల్గటూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, బీర్‌పూర్, రాయికల్ మండలాల్లోని ఘాట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ధర్మపురిలో 470 మీటర్లు, కోటిలింగాలలో 210 మీటర్ల మేర కొత్త ఘాట్ల పనులు మంజూరైనట్లు వెల్లడించారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన పుష్కర అనుభవం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-115 అర్జీల రాక

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక.



సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 115 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 1 దరఖాస్తు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 03 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓ లు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు..బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 02, చందుర్తి మండలం 02, ఇల్లంతకుంట మండలం 03, గంభీరావుపేట మండలం 06, కోనరావుపేట మండలం 06, ముస్తాబాద్ మండలం 07, రుద్రంగి మండలం 00, తంగళ్లపల్లి మండలం 04, వీర్నపల్లి మండలం 02, వేములవాడ అర్బన్ మండలం 03, వేములవాడ రూరల్ మండలం 07, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 01 చొప్పున వచ్చాయి.మండల, డివిజన్ స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు.ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

-నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 05, తెలంగాణ పత్రిక.

మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, జిల్లా విద్యాధికారి మొండయ్య, డీవైఎస్ఓ రాందాస్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

-ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించాలి
-హెచ్ఎం మనీష్ కుమార్




నంగునూరు, అక్టోబర్ 5(తెలంగాణ పత్రిక):

విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నర్మెట ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన షూస్, సాక్స్, బెల్టులను సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల సూచనలు పాటించి విద్యలో రాణించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ విద్యా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు షూస్, సాక్స్, బెల్టులను అందజేశారు.

# 10వ తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల మండలం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5

కోరుట్ల మండలంలోని పైడిమ డుగు, అయిలాపూర్, యూసుఫ్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్ట ర్ సంజయ్ కల్వకుంట్ల సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థుల చదువు, పాఠశాలలో విద్యా వాతావరణం, వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదవాలని సూచించారు. పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధమై మంచి మార్కులు సాధించాలని తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ చదువుతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందించు కోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి ముందుకు సాగాలని ఆకాంక్షించారు...

# మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం 1 లక్ష రూపాయలు అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 05 ( తెలంగాణ పత్రిక ):-

ఇబ్రహీంపట్నం మండలం,పోచారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణం మహోత్తర కార్యక్రమానికి తనవంతుగా టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి సోమవారం సంఘం ఉత్సవ కమిటీ సభ్యులకు ఒక లక్ష రూపాయలను అందజేశారు.మర్రి నిరంజన్ రెడ్డి పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కమిటీ సభ్యులు మనస్ఫూర్తిగా భగవంతున్ని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం యాదవ్,ఉపసర్పంచ్ కృష్ణ యాదవ్,నరసింహ,మైలారం లక్ష్మయ్య,అందెల ఐలయ్య,తుమ్మటి ఐలయ్య,మహేష్,దాయ శ్రీశైలం,మైలారం శివ,బతక రమేష్, శ్రీకాంత్, దాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

GENERAL NEWS

## బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.4.72 లక్షలు



బీర్పూర్ మండలం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5

బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం హుండీలను విప్పి లెక్కించారు. హుండీల ద్వారా మొత్తం రూ. 4,72,507 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి. కిరణ్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం. రాజమొగిలి, రెనోవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, సర్పంచ్ ఏ. హరీష్, ఉపసర్పంచ్ ఎనగంటి జితేందర్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. తుంగూరు శ్రీ సంతోషి మాత సేవా సమితి సభ్యులు కూడా హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

## 61 మంది డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 5



జగిత్యాల పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్లకు సంబంధించి 61 మంది అసలైన లబ్ధిదారుల సమస్యను వెంటనే పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో రద్దైన 61 ఇళ్ల పట్టాల స్థానంలో అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేసినప్పటికీ, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో ప్రస్తుతం సమస్య ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని, ఇంటి నంబర్లను బహిర్గతం చేసి వారి భయాందోళనలు తొలగించాలని కోరారు.అలాగే నూకపెల్లి డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుల విషయంలో వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇళ్లు కేటాయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గతంలో మాదిరిగా ఉన్నతాధికారుల సమక్షంలో డ్రా నిర్వహించి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని కోరారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా ఓరుపుల రాములు యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



ఇల్లంతకుంట అక్టోబర్ 5 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం మండల శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఘనంగా నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు, యాదవ కుల బాంధవులు హాజరైన ఈ సమావేశంలో గొల్లపల్లె గ్రామానికి చెందిన ఓరుపుల రాములు యాదవ్ ను మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పయ్యావుల బాలరాజు ప్రధాన కార్యదర్శిగా బోలవేణి అజయ్, కార్యదర్శిగా జుర్రు రాజయ్య , క్యాషియర్ గా మల్యాల రాజశేఖర్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా దొరగొల్ల కొమురయ్య , దుగ్యాని కుంటయ్య తూముల మహేష్ , నరిగే శ్రీనివాస్ , దారవేణి ఎల్లయ్య లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఓరుపుల రాములు యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో యాదవ బంధువులందరినీ ఏకం చేసి, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని, యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి 97వ జయంతి

మందమర్రి మండలం(రామకృష్ణాపూర్) : తెలంగాణ పత్రిక



కార్మికులు పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహానేత స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 97వ జయంతి వేడుకలను రామకృష్ణాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాకా జీవితం ప్రజాసేవకు అంకితమైందని అన్నారు.కార్మికుల సంక్షేమం కోసం కాకా చేసిన కృషి, సింగరేణి కార్మికుల సమస్యలపై ఆయన పోరాటం, పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించేందుకు చేసిన కృషి, విద్యా రంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు ఆయన ప్రజా సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. కాకా ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రజా సేవలో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కార్మికులు, యువత, పేదలు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు బెంచీలు, పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు తదితర విద్యా సామగ్రిని అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంతెన మల్లమ్మ, దాముఖ శిరీష, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, పల్లె శ్రీదేవి, కూతురు ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీసీఎల్ సెక్రటరీ చంద్రగిరి శ్రీనివాస్, జిల్లా స్పోక్స్ పర్సన్ అబ్దుల్ అజీజ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల రాజ్ కుమార,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్, పట్టణ కమిటీ నాయకులు కాసర్ల ప్రకాష్, బత్తుల శ్రీనివాస్, గోపు రాజం బత్తుల వేణు, ఎర్రబెల్లి రాజేష్,సృజన, ఏల్పుల సత్యనారాయణ, సీనియర్ ముఖ్య నాయకులు పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య, గోపతి రాజయ్య, బొద్దుల ప్రేమ్ సాగర్, పైడకుల శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు గంగయ్య, గోపతి చంద్రయ్య, కట్కూరి సత్యనారాయణ రెడ్డి, కుదిరి రామస్వామి, రామ్ సాయి, అనూష, దీప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల





-పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.

ఎలిగేడు, అక్టోబర్05, (తెలంగాణ పత్రిక):-

ఎలిగేడు మండల్ రాములపల్లి గ్రామంలో రూ. 200 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను సంబంధిత అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ వీప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత బేధాలు లేకుండా అన్ని కులాలు అన్ని మతాలు ఒకే వేదికపై పెద్ద ఎత్తున విద్యాభ్యాసం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తను శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలలో పెద్దపెల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి 70 కోట్లు నిధులు మంజూరు చేసి పాఠశాల భవనాలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, నిర్మించడం జరిగిందని, గత ప్రభుత్వంలో 10 ఏళ్ల పరిపాలనను చేసిన అప్పటి ఎమ్మెల్యే ప్రభుత్వ స్కూళ్లను ఏమాత్రం పట్టించుకోకుండా తన ప్రైవేటు పాఠశాల పైనే దృష్టిపెట్టారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు విమర్శించారు. ప్రవేట్ పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ చదివే పిల్లలకు 30 వేల నుంచి 40 వేల రూపాయలు సంవత్సరానికి ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఉపాధ్యాయులు కూడా నిష్టాతులైన బీఈడీ పట్టాలు పొంది ఉన్న టీచర్లని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలకు విద్యా విధానంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పన గేయంగా సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు సంతోష్ రావు, సింగిల్ విండో చైర్మన్ సామా రాజేశ్వర్ రెడ్డి, రాములపల్లి సర్పంచ్ సిద్ది తిరుపతి యాదవ్, రాకలదేవ్ పల్లి సర్పంచ్ రమాదేవి, ముప్పిరి తోట సర్పంచ్ శైలజ వెంకటరామిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకున్న విద్యుత్ సిఎండీ





పాపన్నపేట, అక్టోబర్ 05:(తెలంగాణ పత్రిక)

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల వన దుర్గామాతను టీజీఎస్ పీడీసీఎల్ సిఎండీ వి. జితేష్ పాటిల్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు .అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మండల పరిధిలోని యూసుఫ్ పేటలో రైతులతో సీఎండీ మాట్లాడారు. రైతులు వారి సాగుపై మాత్రమే ఆధారపడకుండా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆరుతడి పంటల ద్వారా ఎకరాకు మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం మిన్పూర్ 220 కెవి సబ్ స్టేషన్ లోని నార్సింగి ఫీడర్ ను పరిశీలించారు. ఫీడర్ పై లోడ్ సామర్థ్యం అధికంగా ఉందని ఎస్ఈ నారాయణ నాయక్, డీఈ రామేశ్వర స్వామి, మెదక్ పాపన్నపేట ఏడీఈలు వెంకటేశ్వర్లు, మోహన్ బాబు, విద్యుత్ యూనియన్ నాయకులు, పాపన్నపేట, టేక్మాల్ విద్యుత్ ఏఈలు నర్సింలు, ఉదయ్ భాస్కర్, లైన్ ఇన్స్పెక్టర్ టేక్మాల్ సంగయ్య, మిన్పూర్ ఆపరేటర్లు సంపత్, పాపయ్యోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ సునీల్ కుమార్ చౌదరి

-పిఎసిసిఎస్ ఆధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 05.



కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరితో పాటు తహసిల్దార్ కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ. ప్రభుత్వమే వరి ధాన్యం మద్దతు ధర సన్నం,దొడ్డు రకాలకు ప్రభుత్వం తరపున మద్దతు ధర 4,500 నుంచి 5000 వరకు పెంచాలని ఆయన అన్నారు.ప్రైవేటు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఈ ధర కల్పించినచో ప్రైవేటు దళారులకు దాన్యం అమ్మేందుకు రైతులు ఇష్టపడరని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు పుప్పల చిన్న గంగారం కొర్ర రవి నాయక్ డైరెక్టర్లు తుకారం శ్రీనివాసరావు నాయకులు వెల్లంకి రంగబాబు చౌదరి శంకర్ సుదర్శన్ సతీష్ మండల వ్యవసాయ అధికారి రాజు,ఏఈఓ లు, ప్రశాంత్ గౌస్ సొసైటీ కార్యదర్శి కమలేష్ సహకార సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు...

# నాంపల్లి, శాల రామన్నపల్లిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభించిన విప్





**-విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, అక్టోబర్, 05, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి, శాల రామన్నపల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సమస్యలకు పరిష్కారం కల్పించే దిశగా కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. నాంపల్లిలో 100 కేవీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్, శాల రామన్నపల్లిలో 63 కేవీ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట్ల కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నాంపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్, శాల రామన్నపల్లిలో ఏర్పాటు చేసిన 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లోడ్ సమస్యలు, తరచూ ఏర్పడే అంతరాయాలు తగ్గే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలతో పాటు గృహ విద్యుత్ వినియోగదారులకు కూడా మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని విప్ హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు.

# ఏకలవ్య పాఠశాలను రాష్ట్రస్థాయిలో నంబర్ వన్‌గా నిలపాలి



**-పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,అక్టోబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాగాంధారి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను రాష్ట్రస్థాయిలో నంబర్ వన్‌గా నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల జిల్లా స్థాయి పాలక మండలి సమావేశంలో పాఠశాల ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలలోని సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పాలక మండలి సభ్యులు వారానికి ఒకరు చొప్పున పాఠశాలను సందర్శించి, అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పించాలని సూచించారు. పాఠశాలలో చేపడుతున్న ఇంజినీరింగ్ పనులను ఈ నెలలోనే పూర్తి చేస్తామని డీఈఈ సంపత్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు. తదుపరి పాలక మండలి సమావేశాన్ని జనవరిలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పి. చంద్రశేఖర్, ప్రాంతీయ సమన్వయ అధికారి గంగారాం నాయక్, జిల్లా సంక్షేమ అధికారి సౌజన్య, ప్రధానాచార్యులు శ్యామలదేవి, అమర్ సింగ్, మాధవరావు, రవీంద్ర కుమార్, సంతోష్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ తో హైదరాబాద్ మారుతుందా? పేర్లు మాత్రమే మారతాయా?

**-చట్టం మారినంత మాత్రాన పాలన మారుతుందా?**

**-పేర్లు మారడం సంస్కరణ అవుతుందా? అన్నదిచర్చ?**

**-ఇది రాజకీయ విమర్శగా కొట్టివేసే అంశమేనా?**

**-ఇవన్నీ క్యూర్ విజయాన్ని నిర్ణయించే ప్రశ్నలు?**

హైదరాబాద్ ఒక నగరం మాత్రమే కాదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ. దేశంలో వేగంగా విస్తరిస్తున్న మహానగరాల్లో ఒకటి. జనాభా పెరుగు తోంది. రోడ్లపై వాహనాలు పెరుగుతున్నాయి. కొత్త కాలనీలు పుట్టుకొస్తున్నాయి. ఐటీ, పరిశ్రమలు, రియల్ ఎస్టేట్, వాణిజ్యం విస్తరిస్తున్నాయి. కానీ నగరం పెరుగుతున్న వేగానికి తగ్గట్టుగా పాలనా వ్యవస్థ మారిందా? అన్న ప్రశ్న మాత్రం చాలా కాలంగా మిగిలే ఉంది.

ఈ నేపథ్యంలో ఏడు దశాబ్దాలుగా హైదరాబాద్ నగర పాలనకు ఆధారంగా ఉన్న 1955 నాటి జీహెచ్ఎంసీ చట్టానికి బదులుగా కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నన్స్ )యాక్ట్--క్యూర్ అమల్లోకి రావడం కీలక పరిణామం. అక్టోబర్ 2 నుంచి కొత్త చట్టం అమల్లోకి వచ్చింది.

ఓఆర్ఆర్ పరిధిలోని సుమారు 2,053 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని క్యూర్ పరిధిలోకి తీసుకువచ్చి, సైబరాబాద్, మల్కాజిగిరి అనే మూడు కార్పొరేషన్లుగా పునర్వ్యవస్థీకరించారు.

ప్రభుత్వం చెబుతున్న లక్ష్యం స్పష్టమే. నగరం పెరిగిపోయింది. పాత పాలనా వ్యవస్థ సరిపోవడం లేదు. రోడ్లు, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, వరదల నియం త్రణ, సరస్సుల పరిరక్షణ, ట్రాఫిక్, మౌలిక వసతులు ఇవన్నీ ఒక ప్రాంతానికే పరిమితమైన సమస్యలు కావు. మొత్తం మహానగరాన్ని ఒకే యూనిట్‌గా చూసి ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉంది.

ఈ ఆలోచనలో తప్పేమీ లేదు. నిజానికి హైదరాబాద్‌కు ఇలాంటి సమగ్ర పాలనా వ్యవస్థ చాలా కాలంగా అవసరమే. కానీ అసలు ప్రశ్న ఇక్కడే మొదలవుతుంది.

**-చట్టం మారినంత మాత్రాన పాలన మారుతుందా?**




పేర్లు మారడం, కార్యాలయాలు మారడం, అధికారుల వ్యవస్థ మారడం మాత్రమే సంస్కరణ కాదు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతున్నాయా? సమస్య చెప్పడానికి ప్రజలకు దగ్గర్లో బాధ్యత వహించే వ్యవస్థ ఉందా? కార్పొరేటర్, మేయర్, వార్డు కమిటీకి నిజమైన అధికారాలు ఉన్నాయా? ఒక రోడ్డు సమస్య పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని ప్రశ్నించాలి? వరద వస్తే బాధ్యత ఎవరిది? అనుమతులు ఆలస్యమైతే ఎవరు జవాబుదారీ? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం దొరికితేనే క్యూర్ నిజమైన సంస్కరణ అవుతుంది. ఇక్కడే కొన్ని ఆందోళనలు తెరపైకి వస్తున్నాయి.

పట్టణ పాలనపై పనిచేసే జనాగ్రహా సంస్థ చేసిన స్వతంత్ర అంచనాలో క్యూర్ బిల్లుకు 28 శాతం స్కోర్ మాత్రమే వచ్చింది. పాత గవర్నన్స్ చట్టానికి 23 శాతం స్కోర్ ఉండగా, బెంగళూరు గ్రేటర్ బెంగళూరు గవర్నన్స్ యాక్ట్ కు 38 శాతం స్కోర్ వచ్చింది. పారదర్శకత, ప్రణాళిక వంటి అంశాల్లో మెరుగుదల ఉన్నప్పటికీ ఎన్నికైన మేయర్లు, కౌన్సిలర్లు, వార్డు కమిటీలకు తగిన అధికారాలు, ఆర్థిక వనరులు, ప్రజల భాగస్వా మ్యం వంటి అంశాల్లో లోపాలు ఉన్నాయని ఆ సంస్థ అభిప్రాయపడింది.

అంటే ఒకవైపు హైదరాబాద్ కోసం కొత్త పాలనా మోడల్ అని ప్రభుత్వం చెబుతుంటే మరోవైపు అధికార వికేంద్రీకరణ ఎక్కడ? అనే ప్రశ్న వినిపిస్తోంది.

**-ఇది రాజకీయ విమర్శగా కొట్టివేసే అంశమేనా?**

ఇది రాజకీయ విమర్శగా కొట్టిపారేయాల్సిన అంశం కాదు. ఎందుకంటే మహానగర పాలనలో ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండాల్సింది స్థానిక సంస్థలే. ప్రభు త్వం ఎంత మంచి ప్రణాళిక చేసినా దాన్ని అమలు చేసే సామర్థ్యం స్థానిక స్థాయిలో లేకపోతే ఫలితం ఉండదు.




అధికారాలు ఎక్కువగా కమిషనర్ లేదా ఉన్నత స్థాయి అధికారుల వద్దే కేంద్రీకృతమైతే.. ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఎన్నికైన ప్రతినిధుల పాత్ర ఏమిటి? వార్డు కమిటీలకు నిర్ణయాధికారం లేకపోతే ప్రజల భాగస్వామ్యం ఎలా పెరుగుతుంది? మున్సిపల్ సమస్యలపై ఫిర్యాదు చేసిన పౌరుడికి స్వతంత్రంగా పరిష్కారం చూపే వ్యవస్థ లేకపోతే జవాబుదారీతనం ఎలా వస్తుంది?

**-ఇవన్నీ క్యూర్ విజయాన్ని నిర్ణయించే ప్రశ్నలు?**

అయితే క్యూర్ లో కొన్ని కీలక మార్పులు కూడా ఉన్నాయి. మూడు కార్పొరేషన్ల మధ్య సమన్వయం కోసం అపెక్స్ గవర్నన్స్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వంటి వ్యవస్థలు, ట్రాఫిక్, విపత్తు నిర్వహణ, పర్యా వరణం, వారసత్వ పరిరక్షణ వంటి అంశాలకు ప్రత్యేక వ్యవస్థలు, సింగిల్ విండో డిజిటల్ పోర్టల్, ఉమ్మడి బిల్లింగ్ వ్యవస్థ వంటి చర్యలను చట్టం ప్రతిపాదిస్తోంది. సరస్సులు, నాలాలు, అక్రమ నిర్మా ణాలు, స్టార్మ్ వాటర్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇవి కాగితంపై ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.

కానీ హైదరాబాద్ ప్రజలకు కావాల్సింది కాగితంపై కనిపించే సంస్కరణ కాదు. రోడ్లపై కనిపించే మార్పు. వర్షం పడితే రోడ్డు మునగకుండా ఉండాలి. చెత్త సమయానికి తొలగాలి. ట్రాఫిక్ తగ్గాలి. ఫుట్‌పాత్‌లు నడిచేవారికి అందుబాటులో ఉండాలి. సరస్సులు ఆక్రమణలకు గురికాకూడదు. నిర్మాణ అనుమతులు పారదర్శకంగా ఉండాలి. పౌరుడి ఫిర్యాదుకు గడువులో పరిష్కారం రావాలి.

## జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించిన సర్పంచ్ సంధ్యా కుమార్ ముదిరాజ్



తెలంగాణ పత్రిక ఓదెల (అక్టోబర్ 05)

ఓదెల మండలంలోని కనగర్తి దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఒళ్ళే అక్షయ్ కార్తి అభినందించిన సర్పంచ్ సొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ మరియు ఉప సర్పంచ్ మచ్చ సాయి రాణి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి విద్యార్థి చేస్తున్న సాధనకు 5 ఏళ్లలో ఏడుసార్లు రాష్ట్రస్థాయి లో ఆడిన అనుభవంతో ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందని జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనడం కోసం ప్రణాళిక ప్రకారం సాధన చేస్తున్నట్లు పీడీ విష్ణు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయికి కనగర్తి విద్యార్థి వెళ్లడం గ్రామానికి గర్వకారణం అని మరిన్ని విజయాలు సాధిస్తూ ముందుకెళ్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్ సర్పంచి సంధ్య కుమార్ ఉప సర్పంచ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 109 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,అక్టోబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 109 ఫిర్యాదులు, వినతులు అందాయి. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వారి సమస్యలను సానుకూలంగా విని నిబంధనల పరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, డీఆర్‌ఓ పాండు, సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్‌లోని తరంగ్ 2 అతి ఎత్తైన పర్వతాశీ 6,021 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన గిరిజన విద్యార్థివి

**-విద్యార్థి బన్నీని సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,అక్టోబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఎల్లాపూర్ తండాకు చెందిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళా శాల, కామారెడ్డిలో బీకాం తుది సంవత్సరం చదువుతున్న విశ్లావత్ బన్నీ హిమాచల్ ప్రదేశ్‌లోని 6,021 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించి చారిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థి విశ్లావత్ బన్నీని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యతో పాటు సాహస క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ జిల్లాకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. బన్నీ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా తమ ప్రతిభను వివిధ రంగాల్లో చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి రెండు దరఖాస్తులు.. అధికారుల జాడేది

**-సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలకు నిరాశ**



తెలంగాణ పత్రిక /ఓదెల (అక్టోబర్ 05)

ఓదెల: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఓదెలలో రెండు దరఖాస్తులు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చిన దరఖాస్తుదారులకు అధికారులు లేకపోవడంతో నిరాశ ఎదురైనట్లు తెలుస్తోంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ప్రజావాణి సమయంలో అందుబాటులో లేకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై అధికారులు మరింత దృష్టి సారించి, ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కాక వెంకటస్వామి 97వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

తెలంగాణ పత్రిక అక్టోబర్ 05 రామగుండం :

హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత గడ్డం వెంకటస్వామి (కాక) 97వ జయంతి కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,మంత్రి వివేక్ , ఎమ్మెల్యే వినోద్ , ఎంపీ వంశీ తో కలిసి పాల్గొని కాక వెంకటస్వామి విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, కార్మికుల సంక్షేమం కోసం కాక వెంకటస్వామి చేసిన సేవలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్మరించుకున్నారు.కార్మిక వర్గాల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన ప్రజా నాయకుడిగా కాక వెంకటస్వామి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం, కార్మికుల హక్కుల పరిరక్షణకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. కాక వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, కార్మికుల హక్కుల



పరిరక్షణ, పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని రాజ్ ఠాకూర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా, రామగుండం ప్రాంతంతో కాక వెంకటస్వామి కి ఉన్న అనుబంధాన్ని ఈసందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. సింగరేణి ప్రాంత ప్రజల జీవితాలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహానేతగా కాక సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొని కాక వెంకటస్వామి సేవలను స్మరించుకున్నారు.

# స్పైసీ హోటల్‌పై తప్పుడు ప్రచారం చేయొద్దు

**-కక్షపూరితంగా హోటల్ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు బాధాకరం**
**-కరోనా సమయంలోనూ ఎంతోమందికి సేవలందించిన నాగేశ్వరరావు**
**- స్పైసీ హోటల్ యాజమాన్యం నాగేశ్వరరావు**




తెలంగాణ పత్రిక ;అక్టోబర్ 05: భద్రాద్రి కొత్తగూడెం

జిల్లా పాల్వంచ పట్టణంలో గత 15 సంవత్సరాలుగా భోజన ప్రియులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, సుమారు 50 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న స్పైసీ హోటల్‌పై కొందరు కక్షపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తూ హోటల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించడం బాధాకరమని హోటల్ యాజమాన్యం నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పాల్వంచలో స్పైసీ హోటల్ భోజన ప్రియులకు సుపరిచితమైన హోటల్‌గా కొనసాగుతోందని, కస్టమర్లతో స్నేహపూర్వకంగా మెలుగుతూ మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో గత 15 సంవత్సరాలుగా హోటల్‌ను నిర్వహిస్తున్నామని నాగేశ్వరరావు తెలిపారు. హోటల్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ఉపాధి కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.

**-కరోనా కష్టకాలంలోనూ సేవలు**

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో కూడా నాగేశ్వరరావు పలువురికి తనవంతు సహాయ సహకారాలు అందించారని హోటల్ సిబ్బంది పేర్కొంటున్నారు. ఆ కష్టకాలంలో అవసరమైన వారికి భోజనం, ఇతర సహాయాన్ని అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారని వారు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి, హోటల్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం తమకు బాధ కలిగిస్తోందని సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

**-ఉద్యోగి వివాదాన్ని ఆసరాగా చేసుకుని తప్పుడు ప్రచారం**

ఇటీవల హోటల్‌లో పనిచేస్తున్న ఓ సిబ్బంది కస్టమర్లతో దురుసుగా ప్రవర్తించడంతో యాజమాన్యం తరఫున అతడిని మందలించామని నాగేశ్వరరావు తెలిపారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న సదరు వ్యక్తి యాజమాన్యంపై ఆగ్రహంతో హోటల్ పేరు ప్రతిష్టలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆయన ఆరోపించారు. రెండు రోజుల క్రితం గతంలో జరిగిన విషయాలను మనసులో పెట్టుకుని సదరు వ్యక్తి మరోసారి వివాదానికి దిగడంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగిందని తెలిపారు. అనంతరం ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఫిర్యాదులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**-రూ.10 లక్షలు ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తున్నారంటూ ఆరోపణ**

ఈ చిన్నపాటి ఉద్యోగ సంబంధిత వివాదాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రాజకీయ మద్దతుతో హోటల్ ఎదుట ఆందోళనకు దిగడం, బయట నుంచి వచ్చిన వ్యక్తుల ద్వారా రూ.10 లక్షలు ఇవ్వాలంటూ ఒత్తిడి, బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత వివాదాన్ని హోటల్ వ్యాపారానికి ముడిపెట్టి పెద్దది చేయడం సరికాదన్నారు.

**-50 మంది ఉద్యోగులు.. వారి కుటుంబాలకు జీవనాధారం**

స్పైసీ హోటల్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారం వల్ల యాజమాన్యంతో పాటు హోటల్‌పై ఆధారపడి జీవిస్తున్న సుమారు 50 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు కూడా ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని నాగేశ్వరరావు తెలిపారు. వాస్తవాలను తెలుసుకోకుండా సోషల్ మీడియాలో లేదా ఇతర మార్గాల్లో తప్పుడు ప్రచారం చేయడం వల్ల హోటల్ ప్రతిష్టతో పాటు ఉద్యోగుల ఉపాధికి కూడా నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.

**-నిష్పక్షపాత విచారణ జరపాలి**

హోటల్‌లో పనిచేస్తున్న సిబ్బందితో ఎప్పుడూ స్నేహపూర్వక వాతావరణంలోనే వ్యవహరిస్తామని, కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సమస్య ఏదైనా చట్టపరమైన మార్గంలోనే పరిష్కరించుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడకుండా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్పైసీ హోటల్ యాజమాన్యం నాగేశ్వరరావు కోరారు. హోటల్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా తప్పుడు ప్రచారానికి పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.

## కొలనుపాక చెరువులకు తపాస్పల్లి ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలి




తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 ఆలేరు:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని పిన్న చెరువు, అయ్యోరు చెరువు, కొచ్చెరువులను తపాస్పల్లి ప్రాజెక్టు ద్వారా నీటితో నింపి రైతులకు, గ్రామ ప్రజలకు నీటి కొరతను తీర్చాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆలేరు ఎంపీడీవో, తాసిల్దార్లకు గ్రామ సర్పంచి బెదరబోయిన యాకమ్మ వినతిపత్రం అందజేశారు. గ్రామ చెరువులు నీటితో నిండితే ఆయకట్టు రైతులకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బైరీ కాలేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టయ్య కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత

**-50 వేల ఆర్థిక సహాయం**



తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 యాదాద్రి భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్--ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో సుమారు 600 గొర్రెలు మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. గొర్రెలే జీవనాధారంగా ఉన్న కిష్టయ్య కుటుంబం ఒక్కసారిగా భారీ ఆర్థిక నష్టపోయారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఆమె, వారికి ధైర్యం కల్పించారు.బీర్ల ఫౌండేషన్ తరపున అందించిన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి కొంతమేర ఉపశమనం కలిగించనుంది. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ చైర్ బీర్ల అనిత తెలిపారు.ఇదిలా ఉండగా, ప్రమాదంలో జీవనాధారమైన గొర్రెలను కోల్పోయిన బాధిత రైతు కిష్టయ్యకు ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇప్పటికే అధికారులను కోరారు.

# ఎయిర్‌పోర్టులో రూ.1.20 కోట్ల బంగారం పట్టివేత

**-నగల వ్యాపారి బ్యాగులో తరలింపు..**
**-డీఆర్ఐ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి**




తెలంగాణ పత్రిక, (అక్టోబర్ 5) హైదరాబాద్ :

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న బంగారం పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు సుమారు 800 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.1.20 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**-పక్కా సమాచారంతో తనిఖీలు**

హైదరాబాద్‌కు చెందిన ఓ నగల వ్యాపారి తిరుచిరాపల్లి నుంచి ఇండిగో విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన బ్యాగులో అక్రమంగా బంగారం తరలిస్తున్నట్లు డీఆర్ఐ అధికారులకు ముందుగానే సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాశ్రయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం వ్యాపారి బ్యాగును తనిఖీ చేయగా.. అందులో సుమారు 800 గ్రాముల బంగారు ఆభరణాలు గుర్తించారు. వాటికి సంబంధించిన వివరాలు, తరలింపునకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించారు.

**-కేసు నమోదు**

బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్న డీఆర్ఐ అధికారులు.. ఘటనపై కేసు నమోదు చేశారు. బంగారం ఎక్కడి నుంచి వచ్చింది, ఎక్కడికి తరలిస్తున్నారు, తరలింపునకు సంబంధించిన అనుమతులు ఉన్నాయా అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. బంగారం అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలోనూ విచారణ కొనసాగిస్తున్నారు.

# బీర్ల అంటేనే భరోసా





**-మానవత్వం చాటుకున్న బీర్ల ఐలయ్య..**
**-ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సాయం**

తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 హైదరాబాద్/ యాదాద్రిభువనగిరి :

నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలోని మూడో అంతస్తు నుంచి మిర్యాలగూడ పట్టణానికి చెందిన గురుకుల విద్యార్థి ఆవుల నరేందర్ ప్రమాదవశాత్తు కిందపడిన ఘటనలో తీవ్రంగా గాయపడి ఎల్‌బీనగర్ లోని వెల్‌నాక్స్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆసుపత్రికి వెళ్లి నరేందర్‌ను పరామర్శి ంచారు. నరేందర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వైద్యులను అడిగి చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన బీర్ల ఐలయ్య నరేందర్ పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని నరేందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. నరేందర్‌కు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు కొనసాగి స్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు.

## దొరికిన ఫోన్ తిరిగి అప్పజెప్పిన ఉప సర్పంచ్

తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 ఆలేరు:




తనకు దొరికిన ఫోను బాధితుడికి తిరిగి అప్పజెప్పిన ఉప సర్పంచ్ సంఘ టన వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొల్లగూడెం గ్రామం చెందిన ఉపసర్పంచ్ కె.సాయి కుమార్ నాయక్ కు ఆదివారం జనగాం వెళ్లి తిరిగి వస్తున్నగా రోడ్డు పక్కన ఒక మొబైల్ ఫోన్ దొరికింది... అయితే ఆ ఫోను ఆలేరు పోలీసులకు అప్పగిం చడంతో ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వరంగల్ చెందిన ఉపేందర్ గా గుర్తించి అతని పిలిపించి అతని ఫోను ఉప సర్పంచ్ సమక్షంలో ఆలేరు ఎస్సై వినయ్ సోమవారం బాధితునికి అప్పగించారు. దొరికిన ఫోను నిజాయితీగా అప్పగిం చిన ఉపసర్పంచ్ ను అభినందించారు. అలాగే బాధితుడు ఉపేందర్ ఉపస ర్పంచ్ సాయికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త జాబ్ కార్డులకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

**-15 రోజుల్లోనే జారీ.. 18 ఏళ్లు నిండిన వారికి అర్హత**
**-గడ్డం వేణుగోపాల్ రెడ్డి**

తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 మాడుగులపల్లి :



వీబీ--జీ రామ్ జీ కింద కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే జాబ్ కార్డు జారీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. 18 ఏళ్లు నిండిన వారు జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి ఆధార్ కార్డు, ఫొటోను జతచేసి సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులను పరిశీలించి మండల కార్యాల యానికి పంపిస్తారని, ఎంపీడీవో పరిశీలన అనంతరం అర్హులకు జాబ్ కార్డు జారీ అవుతుందని గడ్డం వేణుగోపాల్ రెడ్డి వెల్లడించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపు కోసం కృషి చేయాలి

**- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 మిర్యాలగూడ :

నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మె ల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎ ల్‌ఆర్) పిలుపునిచ్చారు. సోమ వారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పం చులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటు నమోదు, ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలు, ఎన్నికల ప్రచారంపై చర్చించారు. నియోజకవర్గంలోని ప్రతి పట్టభద్రుడిని సంప్రదించి అర్హులైన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకునేలా కృషి చేయాలని బీఎల్‌ఆర్ సూచిం చారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయ కులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచేసి ప్రచారాన్ని విస్తృ తం చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, సర్పం చులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 131 అర్జీలు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 5 యాదాద్రి భువనగిరి:





ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 131 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిం చాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 73, సర్వే ల్యాండ్స్ 12, మున్సిపాలిటీ 10, వ్యవసాయ 6, జిల్లా పరిషత్ 5, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 4, విద్య శాఖ 3, గ్రామీణ అభివృద్ధి 2, పంచాయతీరాజ్ 2, ఉపాధి కల్పన 2, అటవీ 2, పంచాయతీ 2, మైన్స్, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాల, ఇరిగేషన్, లేబర్, సమాచార శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, బీసీ వెల్ఫేర్, శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల, జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

**-మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది**

తెలంగాణ పత్రిక అక్టోబర్ 05,సూర్యాపేట:





నాణ్యమైన వస్త్రాలను వినియోగదారులకు అందించి వారి మన్ననలను పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. జిల్లా కేంద్రంలో బాలాజీ గ్రాండ్ ఎదురుగా నిర్వాహకులు బొల్లెద్దు మహేందర్ సంపూర్ణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టైల్ హౌస్ మెన్స్ వేర్ వస్త్ర దుకాణాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్, విజయవాడ వంటి మహా నగరాలకు ధీటుగా సూర్యాపేట పట్టణం రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మారుతున్న కాలానుగుణంగా వస్త్రాలను అందించాలని, పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల కుంట్ల వేణుగోపాల్,వస్త్ర దుకాణం పట్టణ అధ్యక్షుడు గండూరి కృపాకర్, మేక వెంకన్న, బొల్లెద్దు వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు 2 కాదు ఇకపై 4 డబ్బాలు త్వరలో ఇంటింటికీ పంపిణీ.!



ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే కొత్త నిబంధన వచ్చినా అధికారుల కసరత్తు శూన్యం. ప్రజలు చెత్తను వేరు చేస్తున్నా మున్సిపల్ సిబ్బంది చెత్తను ఒకే ట్రాలీలో వేసుకుంటున్నారు. రంగు డబ్బాల ప్రధాన్యత ఇదే. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరు డబ్బాల్లో వేయాలని గతంలో అధికారులు సూచనలిచ్చారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆ నిబంధనను ఎత్తివేసింది. చెత్తను కొత్తగా 4 విధాలుగా వేరు చేసి ఇవ్వాలని వెల్లడించింది. అయితే ఇది ఎప్పుడో వచ్చినప్పటికీ, దీనిపై అధికారుల నుంచి ఎలాంటి సన్నద్ధత లేదు. నిబంధనల ప్రకారమే ప్రజలు చెత్తను వేరు చేస్తున్నారు. కానీ చెత్తను సేకరించే వారు 4 డబ్బాల్లోని వేరు వేరు చెత్తను ఒకే ట్రాలీలో వేసుకుంటున్నారు.

**ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి**

చెత్తను 4 విధాలుగా సేకరించాలనే నిబంధన ఈ ఏడాది ఏప్రిల్? 1 నుంచే అమల్లోకి వచ్చింది. కొత్త వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. అయితే ప్రతిరోజూ సేకరించే చెత్తను వీలైనంత ఎక్కువగా రీసైక్లింగ్? చేయాలని కూడా నిర్ణయించింది. కానీ దీనిని అధికారులు పాటించకపోవటంతో ఈ నిబంధనలు ప్రజలకు మాత్రమే అన్నట్లుగా బల్దియా వ్యవహరిస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

చెత్తను సేకరించే చోటే 4 రకాల డబ్బాల్లో వేర్వేరుగా చెత్తను నిల్వ చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు. దీనికోసం మూడు కార్పొరేషన్ల కమిషనర్లు రోజూ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జీహెచ్?ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ పరిధిలో రోజూ 10 వేల టన్నుల చెత్త ఉత్పత్తవుతోంది. దాంట్లో ఇంటింటి సేకరణ ద్వారా 8 వేల టన్నుల చెత్త వస్తుంది.

**సుమారు 7 వేల టన్నుల చెత్త రీసైక్లింగ్**

కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనల ప్రకారం ప్రతి ఇంటికి 4 డబ్బాలను అందజేసి వేర్వేరుగా చెత్తను సేకరించాలి. దీని ద్వారా సుమారు 7 వేల టన్నుల చెత్తను రీసైక్లింగ్ చేయొచ్చన్నది అధికారుల ఆలోచన. వేరు చేసిన చెత్తను మున్సిపల్? సిబ్బంది డంపింగ్ యార్డ్‌కు తీసుకెళ్లాలి. కానీ నగరంలో ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. స్వచ్ఛ ఆటోలకు ఒకే ట్రాలీ ఉంది. ఆ ఆటో ట్రాలీలనే నాలుగు భాగాలుగా విభజించాలి. లేదంటే కొత్త ట్రాలీలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే త్వరలోనే హైదరాబాద్‌లో ఇంటింటికీ 4 డబ్బాలను అందజేసేలా అధికారులు కసరత్తులు చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక



## హైదరాబాద్‌లో కొత్త చట్టం వచ్చింది 'క్యూర్'తో భాగ్యనగర పాలన మారనుంది

అక్టోబరు 2 నుంచి కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) చట్టం 2026 అమల్లోకి వచ్చింది. సీఎం అధ్యక్షతన క్యూర్ ఎపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ పని చేస్తుంది. నగరాభివృద్ధి ప్రాధాన్యాలను ఈ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. హైదరాబాద్ మహా నగరంలో అక్టోబర్ 2వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) చట్టం 2026తో ప్రజలకు మున్సిపల్ సేవలు మరింత సులభతరం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. మున్సిపల్, పట్టణాభివృద్ధి(ఎంఏయూడీ) శాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నగర పాలనను నేరుగా పర్యవేక్షించేలా కొత్త వ్యవస్థలో కీలక మార్పులు చేశారు. సీఎం అధ్యక్షతన క్యూర్ ఎపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ నగరాభివృద్ధి ప్రాధాన్యాలను నిర్ణయిస్తుంది. కార్పొరేషన్లు, జలమండలి, విద్యుత్తు, మెట్రో, పోలీస్, రెవెన్యూ, హెచ్ఎండీఏ, ఆర్టీసీ, హైడ్రా అధికారులు ఒకే వేదికపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు.

1955లో మున్సిపల్ చట్టం అమల్లోకి వచ్చినప్పుడు హైదరాబాద్ జనాభా సుమారు 15 లక్షల వరకు ఉండేది. ప్రస్తుత కోర్ అర్బన్ రీజియన్ జనాభా దాదాపు 1.3 కోట్లు. అంటే దాదాపు పది రెట్లకు దగ్గరకు వచ్చిందన్నమాట. హైదరాబాద్? భారీగా విస్తరించడంతో నీటి కొరత, ట్రాఫిక్, వరదలు, ఎండ తీవ్రత, వాయు కాలుష్యం, చెరువులు, నాలాల ఆక్రమణలు, ఎత్తయిన భవనాల్లో అగ్నిప్రమాదాల ముప్పు వంటి కొత్త సవాళ్లు ఏర్పడుతున్నాయి. ఈ మార్పులకు అనుగుణంగా నగరంలో పాలన వ్యవస్థను సమూలంగా మార్చేందుకు ఈ చట్టాన్ని తెచ్చినట్లు ప్రభుత్వం వివరించింది.

**ఆస్తి పన్ను పెరుగుదల 10 శాతం**

ఆస్తి పన్ను విధానంలో క్యూర్? చట్టంలో కీలక మార్పు చేశారు. ఇక వార్షిక అద్దె విలువకు బదులుగా రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించే గైడ్‌లైన్ విలువ ఆధారంగా పన్ను లెక్కించనున్నారు. నివాస ఆస్తులకు గైడ్‌లైన్ విలువపై 0.10–0.50 శాతం మధ్య రేటును మూడు కార్పొరేషన్లు నిర్ణయిస్తాయి. నివాసేతర ఆస్తులకు 0.20–2 శాతం మధ్య రేటు ఉంటుంది. కొత్త రేట్లు ఖరారయ్యే వరకు నివాస ఆస్తులకు పన్ను 0.15 శాతం వర్తిస్తుంది. కమర్షియల్ భవనాలకు 0.75 శాతం రేటు ఉంటుంది. కొత్త విధానంతో ఒకేసారి పన్ను భారం పెరగకుండా చట్టంలో పరిమితులు విధించారు. గత ఏడాది పన్నుతో పోలిస్తే ఏ సంవత్సరంలోనూ పెరుగుదల 10 శాతానికి మించి దాటదు. ఉదాహరణకు ప్రస్తుతం రూ.10 వేల ఆస్తిపన్ను చెల్లిస్తున్న వ్యక్తి, మొదటి ఏడాది గరిష్ఠంగా రూ.11 వేలు చెల్లిస్తే సరిపోతుంది.

నిర్దేశిత విస్తీర్ణం దాటిన భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ చర్యలు కచ్చితంగా పాటించాలి. పర్యావరణహిత చర్యలు తీసుకునే ఆస్తులకు అదనంగా ఆస్తి పన్నులో రాయితీ ఇచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. భవన అనుమతుల ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే ఉంటుంది. నిర్ణీత సమయంలో అధికారులు నిర్ణయం తీసుకోకపోతే ఆ దరఖాస్తు పైఅధికారుల స్థాయికి వెళ్తుంది. నిర్ణయం రాని సందర్భాల్లో డీమ్డ్ అప్రూవల్‌కు క్యూర్ చట్టం అవకాశం ఇస్తోంది. ట్రేడ్ లైసెన్సింగ్ విధానాన్ని కూడా మరింత సులభతరం చేశారు. రాత్రి వేళల్లో ఎక్కువ సమయం వ్యాపార కార్యకలాపాలు కొనసాగే నైట్ ఎకానమీ జోన్లను త్వరలోనే ప్రభుత్వం ప్రకటించనుంది. చిన్న చిన్న ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు పెట్టే విధానంలో కూడా మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఉల్లంఘనలకు ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి, ఆ తర్వాతే జరిమానా విధించే ప్రక్రియపై నిర్ణయం తీసుకుంటారు. క్యూర్ పరిధిలో ఒక శాఖ వేసిన రోడ్డును మరో శాఖ కొద్ది రోజులకే తవ్వే పరిస్థితులు వస్తే దానికి చెక్ పెట్టేలా కొత్త వ్యవస్థ అందుబాటులోకి వస్తోంది. యుటిలిటీ కో ఆర్డినేషన్ కమిటీ ఇలాంటి రోడ్డు తవ్వకాలపై శాఖల మధ్య సమన్వయం చేస్తుంది. ట్రాఫిక్ నిర్వహణకు క్యూర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ అథారిటీ(టీ మార్స్) పని చేస్తుంది. ఫుట్‌పాత్‌లు, వీధి దీపాలు, ట్రాఫిక్ సిగ్నళ్లు, పాదచారుల క్రాసింగ్‌లు, కర్బ్ ర్యాంపులపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. పాఠశాలల వద్ద సేఫ్ స్కూల్ జోన్లు ఏర్పాటు చేసే అవకాశం కూడా ఈ కొత్త క్యూర్ చట్టంలో పొందుపరిచారు.

**చెరువులు, నాలాలకు మరింత రక్షణ**

క్యూర్ పరిధిలో ఉండే చెరువులు, నాలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఆక్రమణలు, పార్కులు, వ్యర్థాల పారవేతపై చర్యలకు హైడ్రాకు చట్టబద్ధమైన అధికారం ఇవ్వనున్నారు. నిర్మాణ వ్యర్థాలను అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తే కఠిన చర్యలతో పాటు జరిమానా కూడా ఉంటుంది. నాలా, చెరువు, ఫుట్‌పాత్‌లపై పారేస్తే జరిమానా రెట్టింపుగా ఉంటుంది.

**విపత్తుల నిర్వహణకు శాశ్వత ప్రణాళిక**

క్యూర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ విపత్తుల నివారణ, ముందస్తు సన్నద్ధత, స్పందన, పునరుద్ధరణ చర్యలను కో–ఆర్డినేషన్ చేస్తుంది. హైడ్రా విపత్తు స్పందన సంస్థగా వ్యవహరిస్తుంది. ఎత్తయిన భవనాలు సహా నిర్దేశిత భవనాలకు ఫైర్ ఆడిట్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ప్రమాద స్థాయిని బట్టి తనిఖీలను అధికార యంత్రాంగం చేపడుతుంది. ప్రాణాలకు తక్షణ ముప్పు ఉన్న భవనాల్లోని లోపాలు సరిచేసే వరకు సీల్ చేసే అవకాశాలూ ఉన్నాయి. వీధులు, పార్కులు, బస్టాప్‌లు, రవాణా కేంద్రాల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ క్యూర్ చట్టం చెబుతోంది. మార్కెట్లు, రవాణా ప్రాంతాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో సీసీ కెమెరాల నిఘాకు ఈ చట్టం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది.

ఒకే నగరం, ఒకే పరిపాలన – హైదరాబాద్‌కు క్యూర్–2026 చట్టం

## కాంగో నదిలో ఘోర విషాదం

నదిలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. రెండు పడవలు ప్రమాదవశాత్తూ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గల్లంతయ్యారు. ఈ ప్రమాదం ఆదివారం (అక్టోబర్ 4) ఈక్వేటర్ ప్రావిన్స్‌లోని న్గోంబే–లుకోలేలా ప్రాంతం సమీపంలో చోటుచేసుకుంది.

**రెండు పడవలు ఎదురెదురుగా ఢీ**

అధికారుల వివరాల ప్రకారం.. ఒక పడవ దేశంలోని వాయువ్య ప్రాంతమైన ఉబాంగి నుంచి రాజధాని కిన్షాసాకు వెళ్తుండగా.. మరో పడవ కిన్షాసా నుంచి లుకోలేలా వైపు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో రెండు పడవలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పలువురు నదిలో మునిగి ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు గల్లంతయ్యారు.

**గల్లంతైన వారి కోసం గాలింపు**

సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. నదిలో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గల స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాదానికి గురైన పడవల్లో ఒకటి చమురు రవాణా చేస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఢీకొన్న అనంతరం చమురు నదిలో కలవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడినట్లు సమాచారం. చమురు కారణంగా తప్పించుకోలేకపోయారా? కొంతమంది ప్రయాణికులకు ఈత వచ్చినప్పటికీ.. భారీగా చమురు నీటిపై తేలడంతో వారు ప్రమాదం నుంచి బయటపడటం కష్టమైందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టి ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నారు. కాంగోలో పడవ ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటుండటం, ఇలాంటి ఘటనల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా కేటీఆర్

# ఒక రాజకీయ మెడిసిన్




**సిరిసిల్ల ప్రగతి పథం.. ఆయన నాయకత్వంలో సరికొత్త చరిత్ర!**

**చేనేత రంగానికి ఊపిరి.. విద్య, వైద్యం, మౌలిక వసతుల్లో నూతన శకం**

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్



ఒక ప్రాంత ముఖచిత్రాన్ని మార్చడం అంటే కేవలం నిర్మాణాలు చేపట్టడం మాత్రమే కాదు; అక్కడి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం, ఆత్మహత్యల నిలయంగా ఉన్న సీమను ప్రగతి పథంలోకి నడిపించడం. రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ చరిత్రను పరిశీలిస్తే కేటీఆర్ నాయకత్వానికి ముందు, ఆ తర్వాత అనేంతటి మహత్తరమైన మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ఒకప్పుడు నేత కార్మికుల ఆకలి కేకలు, ఆర్థిక సంక్షోభాలు, ఆత్మహత్యల వార్తలతో వార్తల్లో నిలిచే సిరిసిల్ల.. నేడు దేశానికే టెక్స్‌టైల్ రంగానికి తలమానికమై, నవ శకానికి దిక్సూచిగా నిలిచింది. కేటీఆర్ చూపుతున్న ప్రాతినిధ్యం, నిరంతర శ్రమ వల్లనే ఇది సాధ్యమైందని సిరిసిల్ల ప్రజలు, చేనేత కార్మికులు ఎలుగెత్తి చాటుతున్నారు.

**చేనేత రంగానికి ఊపిరి.. కార్మికుడి ముఖంలో చిరునవ్వు**

ఒకప్పుడు పనిలేక, అప్పుల బాధ తాళలేక కుదేలైన పవర్‌లూమ్, చేనేత కార్మికులకు కేటీఆర్ నిర్ణయాలు పెద్ద కొండంత అండగా నిలిచాయి. నిరంతరం పని కల్పించాలనే సంకల్పంతో బతుకమ్మ చీరలు, రాజీవ్ విద్యామిషన్ పాఠశాల విద్యార్థుల సీఆర్పీఎఫ్ యూనిఫారాల ఉత్పత్తి ఆర్డర్లను నేరుగా సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికులకే కేటాయించేలా చొరవ తీసుకున్నారు. దీనివల్ల వేలాదిమంది కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి భరోసా లభించింది. బతుకమ్మ చీరల పథకం ద్వారా రూ. వందల కోట్ల ఆర్డర్లు సిరిసిల్ల నేతన్నల చేతికి చేరడంతో వారి ఆర్థిక స్థిరత్వం పటిష్టమైంది. "మాకు బతుకునిచ్చిన నాయకుడు, నేతన్నల కష్టాలను స్వయంగా చూసి కరిగిన మనసు ఉన్న నాయకుడు కేటీఆర్" అని స్థానిక కార్మికులు ఎంతో అభిమానంతో కొనియాడుతున్నారు.

**ఆధునీకీకరణతో గ్లోబల్ బ్రాండ్‌గా సిరిసిల్ల టెక్స్‌టైల్స్**

సాంప్రదాయ నేత పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, ఆధునిక యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా సిరిసిల్లను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే ప్రయత్నం జరిగింది. ఆటోమేటిక్ డాబీ, జాకార్డ్ వంటి అత్యాధునిక యంత్రాలను సబ్సిడీపై అందించడం, 'అపారెల్ పార్క్' స్థాపన ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలను ఆకర్షించడం సిరిసిల్లను ఒక గ్లోబల్ టెక్స్‌టైల్ హబ్‌గా తీర్చిదిద్దింది. కేటీఆర్ చొరవతో ఇక్కడ తయారైన వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు పొందాయి. కార్మికులకు కేవలం మజూరీ మాత్రమే కాకుండా యజమానులుగా ఎదిగేలా ప్రోత్సాహకాలు అందించడం ఆయన దూరదృష్టికి నిదర్శనం.

**విద్య, వైద్యం, తాగునీరు.. సర్వాంగ సుందరంగా మోడల్ నియోజకవర్గం**

సిరిసిల్ల అభివృద్ధి కేవలం వస్త్ర రంగానికే పరిమితం కాలేదు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో సిరిసిల్ల రాష్ట్రానికే రోల్ మోడల్‌గా మారింది. ప్రభుత్వ మెడికల్ కాలేజ్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ వంటి ఉన్నత విద్యాసంస్థలను సిరిసిల్లకు తీసుకువచ్చి, స్థానిక యువతకు అద్భుతమైన విద్యా అవకాశాలను అందుబాటులోకి తెచ్చారు. జిల్లా ఆసుపత్రి శ్రేణిని పెంచడం, ఆధునిక ఐసీయూ వసతులు, డయాగ్నోస్టిక్ సెంటర్ల ఏర్పాటు తో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచిత ంగా అందేలా చేశారు. ఫోర్ లేన్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి ద్వారా సిరిసిల్ల పట్టణానికి సరికొత్త కాంతిని తెచ్చారు.

**ప్రజాక్షేత్రంలో అపారమైన అభిమానం.. ప్రజా నాయకుడిగా చెరగని ముద్ర**

ఏ సమయమొచ్చినా సిరిసిల్ల ప్రజలకు, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలు వినడం కేటీఆర్‌కు ఉన్న ప్రత్యేక శైలి. విపత్తులు వచ్చినా, కష్టాలు ఎదురైనా ముందడుగు వేసి ప్రజలకు ధైర్యం చెప్పడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. "సిరిసిల్ల మా ఇల్లు.. ఇక్కడి ప్రజలు నా కుటుంబ సభ్యులు" అని ఆయన పదే పదే చెప్పే మాటలు స్థానిక ప్రజల గుండెల్లో బలంగా నాటుకుపోయాయి. పార్టీలకు అతీతంగా ప్రతి వర్గం ప్రజలు కేటీఆర్ అందించిన అభివృద్ధి, చూపించిన ఆప్యాయతను గుర్తుచేసుకుంటూ ప్రశం సల జల్లు కురిపిస్తున్నారు.

**నవశకానికి నిదర్శనం.. నిరంతరం ముందడుగు**

రాజకీయ పరిస్థితులు, అధికార మార్పిడులు ఎలా ఉన్నప్పటికీ.. ఒక ప్రాంతానికి చేసిన మేలు, నిర్మించిన మౌలిక వసతులు, అందించిన జీవిత భరోసా ఎప్పటికీ నిలిచిపోతాయి. ఆకలి చావుల నుంచి ఆత్మగౌరవంతో బతికే స్థాయికి సిరిసిల్లను తీర్చిదిద్దడంలో కేటీఆర్ వేసిన ముద్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. చేనేత సిరులను పండించిన ఆ నాయకత్వ పటిమ, విజన్ నేడు నవశకానికి దిక్సూచిగా నిలుస్తోంది.

**తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం**

ఒక ప్రాంత ముఖచిత్రాన్ని మార్చడం అంటే కేవలం నిర్మాణాలు చేపట్టడం మాత్రమే కాదు; అక్కడి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం, ఆత్మహత్యల నిలయంగా ఉన్న సీమను ప్రగతి పథంలోకి నడిపించడం. రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ చరిత్రను పరిశీలిస్తే కేటీఆర్ నాయకత్వానికి ముందు, ఆ తర్వాత అనేంతటి మహత్తరమైన మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ఒకప్పుడు నేత కార్మికుల ఆకలి కేకలు, ఆర్థిక సంక్షోభాలు, ఆత్మహత్యల వార్తలతో వార్తల్లో నిలిచే సిరిసిల్ల.. నేడు దేశానికే టెక్స్‌టైల్ రంగానికి తలమానికమై, నవ శకానికి దిక్సూచిగా నిలిచింది. కేటీఆర్ చూపుతున్న ప్రాతినిధ్యం, నిరంతర శ్రమ వల్లనే ఇది సాధ్యమైందని సిరిసిల్ల ప్రజలు, చేనేత కార్మికులు ఎలుగెత్తి చాటుతున్నారు.

**చేనేత రంగానికి ఊపిరి.. కార్మికుడి ముఖంలో చిరునవ్వు**

ఒకప్పుడు పనిలేక, అప్పుల బాధ తాళలేక కుదేలైన పవర్‌లూమ్, చేనేత కార్మికులకు కేటీఆర్ నిర్ణయాలు పెద్ద కొండంత అండగా నిలిచాయి. నిరంతరం పని కల్పించాలనే సంకల్పంతో బతుకమ్మ చీరలు, రాజీవ్ విద్యామిషన్ పాఠశాల విద్యార్థుల సీఆర్పీఎఫ్ యూనిఫారాల ఉత్పత్తి ఆర్డర్లను నేరుగా సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికులకే కేటాయించేలా చొరవ తీసుకున్నారు. దీనివల్ల వేలాదిమంది కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి భరోసా లభించింది. బతుకమ్మ చీరల పథకం ద్వారా రూ. వందల కోట్ల ఆర్డర్లు సిరిసిల్ల నేతన్నల చేతికి చేరడంతో వారి ఆర్థిక స్థిరత్వం పటిష్టమైంది. "మాకు బతుకునిచ్చిన నాయకుడు, నేతన్నల కష్టాలను స్వయంగా చూసి కరిగిన మనసు ఉన్న నాయకుడు కేటీఆర్" అని స్థానిక కార్మికులు ఎంతో అభిమానంతో కొనియాడుతున్నారు.

**ఆధునీకీకరణతో గ్లోబల్ బ్రాండ్‌గా సిరిసిల్ల టెక్స్‌టైల్స్**

సాంప్రదాయ నేత పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, ఆధునిక యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా సిరిసిల్లను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే ప్రయత్నం జరిగింది. ఆటోమేటిక్ డాబీ, జాకార్డ్ వంటి అత్యాధునిక యంత్రాలను సబ్సిడీపై అందించడం, 'అపారెల్ పార్క్' స్థాపన ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలను ఆకర్షించడం సిరిసిల్లను ఒక గ్లోబల్ టెక్స్‌టైల్ హబ్‌గా తీర్చిదిద్దింది. కేటీఆర్ చొరవతో ఇక్కడ తయారైన వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తి ంపు పొందాయి. కార్మికులకు కేవలం మజూరీ మాత్రమే కాకుండా యజమానులుగా ఎదిగేలా ప్రోత్సాహకాలు అందించడం ఆయన దూరదృష్టికి నిదర్శనం.

**విద్య, వైద్యం, తాగునీరు.. సర్వాంగ సుందరంగా మోడల్ నియోజకవర్గం**

సిరిసిల్ల అభివృద్ధి కేవలం వస్త్ర రంగానికే పరిమితం కాలేదు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో సిరిసిల్ల రాష్ట్రానికే రోల్ మోడల్‌గా మారింది. ప్రభుత్వ మెడికల్ కాలేజ్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ వంటి ఉన్నత విద్యాసంస్థలను సిరిసిల్లకు తీసుకువచ్చి, స్థానిక యువతకు అద్భుతమైన విద్యా అవకాశాలను అందుబాటులోకి తెచ్చారు. జిల్లా ఆసుపత్రి శ్రేణిని పెంచడం, ఆధునిక ఐసీయూ వసతులు, డయాగ్నోస్టిక్ సెంటర్ల ఏర్పాటుతో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందేలా చేశారు. ఫోర్ లేన్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి ద్వారా సిరిసిల్ల పట్టణానికి సరికొత్త కాంతిని తెచ్చారు.

**ప్రజాక్షేత్రంలో అపారమైన అభిమానం.. ప్రజా నాయకుడిగా చెరగని ముద్ర**

ఏ సమయమొచ్చినా సిరిసిల్ల ప్రజలకు, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలు వినడం కేటీఆర్‌కు ఉన్న ప్రత్యేక శైలి. విపత్తులు వచ్చినా, కష్టాలు ఎదురైనా ముందడుగు వేసి ప్రజలకు ధైర్యం చెప్పడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. "సిరిసిల్ల మా ఇల్లు.. ఇక్కడి ప్రజలు నా కుటుంబ సభ్యులు" అని ఆయన పదే పదే చెప్పే మాటలు స్థానిక ప్రజల గుండెల్లో బలంగా నాటుకుపోయాయి. పార్టీలకు అతీతంగా ప్రతి వర్గం ప్రజలు కేటీఆర్ అందించిన అభివృద్ధి, చూపించిన ఆప్యాయతను గుర్తుచేసుకుంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

**నవశకానికి నిదర్శనం.. నిరంతరం ముందడుగు**

రాజకీయ పరిస్థితులు, అధికార మార్పిడులు ఎలా ఉన్నప్పటికీ.. ఒక ప్రాంతానికి చేసిన మేలు, నిర్మించిన మౌలిక వసతులు, అందించిన జీవిత భరోసా ఎప్పటికీ నిలిచిపోతాయి. ఆకలి చావుల నుంచి ఆత్మగౌరవంతో బతికే స్థాయికి సిరిసిల్లను తీర్చిదిద్దడంలో కేటీఆర్ వేసిన ముద్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. చేనేత సిరులను పండించిన ఆ నాయకత్వ పటిమ, విజన్ నేడు నవశకానికి దిక్సూచిగా నిలుస్తోంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143